WELCOME TO THE SCHOOL OF
EDU APPROACH
EDU APPROACH PROFESSIONALS PVT. LTD.
WISDOM FOR NATION
EXPERT FACULTY | ONLINE CLASSES | FOCUSED APPROACH | GLOBAL OUTLOOK | SUCCESS DRIVEN
5 YEARS OF TRANSFORMING AMBITIONS INTO ACHIEVEMENTS

మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

9.10.2026 శుక్రవారం Friday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 163 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

### మహాత్మా.. మోదీ, జ్ఞానేశ్‌లకు సద్బుద్ధి ప్రసాదించు!



**రాజ్ ఘాట్ వద్ద ఇండి కూటమి వినూత్న నిరసన..**
**మహాత్ముడికి నివాళి అర్పించి.. 2 గంటలు ధర్నా**
**మోదీ, అమిత్, మోహన్ భాగవత్, జ్ఞానేశ్ కుట్రలతో దేశాన్ని హైజాక్ చేశారు**
**వారికి శిక్షపడటం ఖాయం: రాహుల్ గాంధీ**
**ఇండి కూటమి ఎంపీలకు రెస్టారెంట్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన కాంగ్రెస్**
**అక్కడి నుంచి రాజఘాట్కు వెళ్లిన నేతలు**
**పోలీసులపై దాడి చేశారంటూ రాహుల్, ప్రియాంక, నేతలపై మూడు కేసులు**
**నమోదు సీఈసీ జ్ఞానేశ్‌కు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత**

స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్?కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళులర్పించారు. ఢిల్లీలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్లు తెలిపారు.

4



# పేదల ఓట్లు తొలగించే కుట్ర

**ఓటు హక్కు హరణకు బీజేపీ పార్టీ పన్నాగం**
**సైమన్ కమిషన్?లా ఉపయోగించే ప్లాన్**
**మోదీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు**
**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి**
**గల్లీ నుంచి ఢిల్లీ వరకూ పోరాటం తప్పదు**
**ఢిల్లీ ఇండియా కూటమి నిరసనలో రేవంత్**

**జనతా న్యూస్, న్యూఢిల్లీ, అక్టోబర్ 08 :** ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ

మిగతా 2 లో

## రాజ్యాంగ సంస్థలు ఎవరి సొత్తు కాదు

విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలు
అనవసర గందరగోళం సృష్టించరాదు
మాజీ న్యాయమూర్తుల ఘాటు వ్యాఖ్యలు!




## బీజేపీ వ్యతిరేక ఓట్లు తొలగించే కుట్ర

**సర్ ప్రక్రియతో కుట్రకు తెరతీసారు**
**అభిజీత్ దీప్కే, ధ్రువ్ రాఠీ, ప్రకాశ్ రాజ్**
**సీఈసీ రాజీనామాకు పలువురు డిమాండ్**
**పీపుల్స్ ట్రైబ్యునల్ పేరుతో భారీ నిరసన**
**కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన**



## కాంగ్రెస్ చలో లోక్‌భవన్ ముట్టడి ఉద్రిక్తం

**సీఈసీ రాజీనామాకు డిమాండ్ చేస్తూ నిరసన**
**భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ**
**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు అరెస్ట్**

హైదరాబాద్‌లో ఓటర్ల సవరణ ప్రక్రియలో భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిన చలో లోక్ భవన్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నగరంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి.



## ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి

క్రమటోర్స్క్ బస్టాప్‌పై బాంబుల వర్షం
బస్టాప్‌లో 33 మంది పౌరుల మృతి



## భారత్‌లో స్టార్‌లింక్‌ను అడుగు పెట్టకుండా అడ్డు

గుత్తాధిపత్యాన్ని కాపాడుకునేందుకే కొందరు కుట్ర
ఎక్స్ వేదికగా ఎలాన్‌మస్క్ సంచలన వ్యాఖ్యలు

.. వివరాలు 2లో

## గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

అమెరికాలో పెర్మ్ సస్పెన్షన్..
ఐటీ దిగ్గజాలకు భారీ షాక్
భారత టెక్కీల గ్రీన్ కార్డ్ ఆశలు గల్లంతు!

.. వివరాలు 2లో

## మారుమూల పల్లెలకూ బ్యాంకులు, ఆసుపత్రులు

### టెలికాం రంగంలో సరికొత్త విప్లవం తెచ్చాం

**'డిజిటల్ ఇండియా'తో టెక్నాలజీ అందుబాటులోకి**
**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు**
**ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన మోదీ**

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న 10వ ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ భారత టెలికాం, డిజిటల్ రంగాల ప్రగతిని సమగ్రంగా వివరించారు. కరోనా సంక్షోభ సమయంలోనూ వెనకడుగు వేయకుండా టెలికాం సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు బలంగా తీసుకెళ్లామని చెప్పారు.

4




## వ్యాపారులకు భారీ ఊరట

**పన్ను అధికారులకు అరెస్ట్ అధికారం రద్దు**
**ప్రాసిక్యూషన్ పరిమితి రూ. 5 కోట్లకు పెంపు**
**ఇ-కామర్స్ వ్యాపారులకు జరిమానా తగ్గింపు**
**జీఎస్టీ నిభంధనల్లో సంచలన మార్పులు**
**57వ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు!**

4



## జూరాల కాలువకు నీరొదిలిన రైతులపై కేసు

**14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్ నమోదు**
**ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడన పాలన**
**సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి**
**అందుకే రైతులు జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళన**
**రైతులపై కేసులు పెట్టడం హేయమైన చర్య**
**రైతులపై కేసుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం**
**కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**

3



జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్?ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు.

# భారత్‌లో స్టార్‌లింక్‌ను అడుగుపెట్టకుండా అడ్డు

## గుత్తాధిపత్యాన్ని కాపాడుకునేందుకే కొందరు కుట్ర

## ఎక్స్ వేదికగా ఎలాన్‌మస్క్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** శాటిలైట్ ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్‌లింక్‌ను అడుగుపెట్టకుండా భారత్‌లో టెలికాం రంగంలో ఏకఛత్రాధిపత్యం చెలాయిస్తున్న కొందరు శక్తిమంతులు అడ్డుకుంటున్నారని ఆ సంస్థ అధినేత ఎలాన్‌మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత టెలికాం మార్కెట్‌పై తమకున్న గుత్తాధిపత్యాన్ని కాపాడుకునేందుకే వారు ఈ కుట్ర చేస్తున్నారని, ఇది భారత ప్రజలపై చేస్తున్న నేరమని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దీని వెనుక ఉన్నది ఎవరో ఇప్పటికే మీరు ఊహించుకోవచ్చంటూ ఎక్స్ వేదికగా మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయితే, ఆయన నేరుగా ఏ కంపెనీ లేదా వ్యక్తుల పేర్లను అందులో ప్రస్తావించలేదు. భారతదేశంలోని మారుమూల గ్రామాలకు ఇప్పటికీ మెరుగైన ఇంటర్నెట్ సదుపాయాలు అందుబాటులో లేవని డాడ్జ్‌డిజైనర్ అనే ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు కీలకంగా మారతాయని అందులో వివరించారు. భారత టెలికాం మార్కెట్‌లో తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి కొందరు కుబేరులు స్టార్‌లింక్ ప్రవేశాన్ని అడ్డుకుంటున్నారని మస్క్ ఆరోపించారు. ఈ వ్యక్తులను రష్యాకు చెందిన ఒలిగార్క్‌లతో పోల్చారు. ఒలిగార్క్‌లు అంటే రాజకీయ, ఆర్థిక వ్యవస్థలపై గణనీయమైన ప్రభావం చూపగల సంపన్నులు. భారత్‌లో ఉగ్రవాదులు స్టార్‌లింక్ సేవలను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలను కూడా మస్క్ తోసిపుచ్చారు. భారతదేశంపై స్టార్‌లింక్ శాటిలైట్ బీమ్స్‌ను నిలిపివేశామని, అందువల్ల ఈ సేవలను ఎవరైనా ఉపయోగించారన్న వాదనలు పూర్తిగా అవాస్తవమని ఎక్స్‌లో స్పష్టం చేశారు. మణిపుర్ సమీపంలో మయన్మార్ దళాలు స్టార్‌లింక్ టెర్మినల్లను స్వాధీనం చేసుకున్నాయని పేర్కొంటూ వచ్చిన మరో పోస్టుపై ఈ చర్చ మొదలైంది. భారత్‌లో స్టార్‌లింక్ ఉపగ్రహ సంకేతాలు అందుబాటులో లేనప్పుడు అక్కడి పరికరాలు ఆ సేవకు అనుసంధానమయ్యే అవకాశం లేదని డాడ్జ్‌డిజైనర్ ఖాతా వాదించింది. భారత్‌లో ఉగ్రవాదులు స్టార్‌లింక్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు అర్థరహితమని పేర్కొంది. ఈ వాదనకు మస్క్ స్పందిస్తూ, భారతదేశంపై స్టార్‌లింక్ బీమ్స్ నిలిపివేసిన విషయాన్ని ధ్రువీకరించారు. స్టార్‌లింక్ అనేది స్పేస్‌ఎక్స్‌కు చెందిన టెలికమ్యూనికేషన్ల అనుబంధ సంస్థ. ఉపగ్రహాల ద్వారా బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను అందించడం దీని ప్రధాన లక్ష్యం. ఇదిలా ఉండగా భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు స్టార్‌లింక్ వంటి సేవలు అవసరమని డాడ్జ్‌డిజైనర్ పోస్టు వివరించింది. మే 2026 నాటికి దేశంలోని 11,256 గ్రామాలకు 4జీ కవరేజీ లేదని పేర్కొంది. మార్చి 2026 నాటికి దేశంలో మొత్తం 1.093 బిలియన్ ఇంటర్నెట్ సబ్‌స్క్రిప్షన్లు ఉండగా, వాటిలో 440.87 మిలియన్లు గ్రామీణ ప్రాంతాలకు చెందినవని తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో ప్రతి 100 మందికి 123.80 ఇంటర్నెట్ సబ్‌స్క్రిప్షన్లు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఖ్య 48.31గా ఉందని ఆ పోస్టులో పేర్కొన్నారు. దేశంలోని మొత్తం ఇంటర్నెట్ సబ్‌స్క్రిప్షన్లలో వైర్డ్ బ్రాడ్‌బ్యాండ్ వాటా 4.26 శాతమేనని వివరించారు. ఫైబర్ నెట్‌వర్క్ లేదా మొబైల్ టవర్లను ఏర్పాటు చేయడం కష్టంగా ఉండే మారుమూల గ్రామాలు, పర్వత ప్రాంతాలు, ద్వీపాలకు శాటిలైట్ ఇంటర్నెట్ ద్వారా వేగవంతమైన కనెక్టివిటీ అందించవచ్చని పోస్టు పేర్కొంది. దీనివల్ల గ్రామీణ పాఠశాలల్లో ఆన్‌లైన్ విద్యకు, వైద్య కేంద్రాల్లో దూరవైద్య సేవలకు, చిన్న వ్యాపారాలు తమ వినియోగదారుల పరిధిని విస్తరించుకోవడానికి ప్రయోజనం కలుగుతుందని తెలిపింది.

# గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

## అమెరికాలో పెర్మ్ సస్పెన్షన్... ఐటీ దిగ్గజాలకు భారీ షాక్

## భారత టెక్కీల గ్రీన్ కార్డ్ ఆశలు గల్లంతు!

**న్యూఢిల్లీ :** అమెరికాలో ఐటీ రంగంలో పనిచేస్తూ శాశ్వత నివాస హోదా పొందాలని ఆశపడుతున్న వేలాది మంది భారతీయ నిపుణులకు అమెరికా ప్రభుత్వం తీరని గుండెకోత మిగిల్చింది. అమెరికన్ల ఉద్యోగ అవకాశాలు, వేతన భద్రతను పరిరక్షించడమే ధ్యేయంగా వైట్‌హౌస్ వేదికగా జరిగిన అత్యున్నత సమావేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లేబర్ సంచలన నిర్ణయం ప్రకటించింది. వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ నేతృత్వంలోని యాంటీ ఫ్రాడ్ టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణలో ఐటీ ఔట్‌సోర్సింగ్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , ఇన్ఫోసిస్, వి?ో, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, కాప్‌జెమినిలతో పాటు అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సంస్థలపై పెర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ కార్యక్రమం నుంచి తాత్కాలిక సస్పెన్షన్ వేటు వేసింది. ఇకపై ఈ సంస్థల నుంచి కొత్త పెర్మ్ దరఖాస్తులు స్వీకరించబోమని, ప్రస్తుతం ప్రాసెసింగ్‌లో ఉన్న ఫైళ్లను కూడా తక్షణమే నిలిపివేస్తున్నామని తేల్చిచెప్పింది. అసలు అమెరికాలో విదేశీ ఉద్యోగికి ఇబీ-2, ఇబీ-3 కేటగిరీల కింద గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్ ప్రారంభించాలంటే ఈ పెర్మ్ ప్రక్రియే అత్యంత కీలకమైన, చట్టబద్ధమైన మొదటి మెట్టు. సదరు ఉద్యోగానికి అవసరమైన అర్హతలున్న అమెరికన్ పౌరులు ఎవరూ స్థానికంగా అందుబాటులో లేరని, విదేశీయుడిని నియమించడం వల్ల స్థానిక వర్కర్ల వేతనాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడటం లేదని కంపెనీలు సాక్ష్యాధారాలతో కార్మిక శాఖకు నిరూపించి సర్టిఫికేషన్ పొందాల్సి ఉంటుంది. ఈ అనుమతి వచ్చిన తర్వాతే కంపెనీలు యూఎస్‌సీఐఎస్ వద్ద ఐ-140 పిటిషన్ దాఖలు చేసే అర్హత సాధిస్తాయి. ఇప్పుడు ఈ ప్రధాన రహదారినే అమెరికా మూసివేయడంతో సదరు దిగ్గజ సంస్థలు తమ ఉద్యోగుల తరఫున గ్రీన్ కార్డ్ ప్రక్రియను ప్రారంభించే అర్హతను కోల్పోయాయి.గత కొన్నేళ్లుగా అమెరికా హెచ్-1బీ మరియు పెర్మ్ నిబంధనలను ఈ ఔట్‌సోర్సింగ్ కంపెనీలు పక్కదారి పట్టిస్తున్నాయని, లొసుగులను ఆసరాగా చేసుకుని విదేశీ నిపుణుల రిక్రూట్‌మెంట్‌లో తీవ్ర దుర్వినియోగానికి పాల్పడ్డాయని ఫెడరల్ దర్యాప్తు బృందాలు నిర్ధారించాయి. దాదాపు 30 లక్షల మంది విదేశీయుల కోసం దరఖాస్తులు చేసి, 2.3 లక్షలకు పైగా హెచ్-1బీ అనుమతులు, లక్షకు పైగా పెర్మ్ సర్టిఫికేషన్లు పొందడం ద్వారా అమెరికన్ పౌరులకు చెందాల్సిన స్థానిక ఉద్యోగ అవకాశాలను దెబ్బతీశారని కార్మిక శాఖ మండిపడింది. తీవ్ర ఫెడరల్ విచారణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, స్థానిక కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ కఠిన ఆంక్షలను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.

# సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌పై పోక్సో కేసు!

**న్యూఢిల్లీ :** కేరళలో మైనర్ బాలుడిపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ సోషల్ మీడియా మహిళా ఇన్‌ఫ్లుయెన్సర్‌పై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. త్రిస్సూర్ జిల్లాలో ఈ ఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు. నిందితురాలిపై త్రిస్సూర్ వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో పిల్లలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం కింద వివిధ సెక్షన్లతో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 11 ఏళ్ల బాలుడిపై నిందితురాలు లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపిస్తూ మూడు రోజుల క్రితం ఫిర్యాదు అందింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేశారు. అనంతరం బాలుడికి త్రిస్సూర్ జనరల్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షలు, బాలుడి వాంగ్మూలం ఆధారంగా దర్యాప్తును కొనసాగిస్తున్నారు. కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు ప్రస్తుతం గోప్యంగా ఉంచుతున్నారు. నిందితురాలిని ప్రశ్నించడంతో పాటు ఘటనకు సంబంధించిన ఇతర వివరాలను సేకరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కేసు దర్యాప్తు ప్రస్తుతం కీలక దశలో ఉందని, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్‌కు సంబంధించిన కేసు కావడంతో బాధితుడి గుర్తింపును పోలీసులు వెల్లడించలేదు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళపై చట్టపరమైన చర్యలు దర్యాప్తులో వెలుగుచూసే ఆధారాల ఆధారంగా ముందుకు సాగుతామని పోలీసులు తెలిపారు.

...............

# పేదల ఓట్లు తొలగించే కుట్ర

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. “మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది” అని ఆయన పేర్కొన్నారు. సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. “1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు



అంగీకరించరు,” అని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి ‘విభజించు-పాలించు’ ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. “ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది,” అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# కాంగ్రెస్ చలో లోక్ భవన్ ముట్టడి ఉద్రిక్తం

## సీఈసీ రాజీనామాకు డిమాండ్ చేస్తూ నిరసన

## భారీ ప్రదర్శనగా ఇండీ కూటమి ప్రతినిధులు ర్యాలీ

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు అరెస్ట్

**హైదారాబాద్, అక్టోబర్ 08 :** హైదరాబాద్‌లో ఓటర్ల సవరణ ప్రక్రియలో భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిన చలో లోక్ భవన్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నగరంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ లోక్ భవన్ వైపు దూసుకెళ్లింది. వందలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు లోక్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి మరియు కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌లను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టుల అనంతరం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు నెలకొన్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన ఓటు హక్కును కాపాడటంలో సిఇసి విఫలమయ్యారని ఆరోపించారు. పారదర్శకమైన రీతిలో ఎన్నికల వ్యవస్థ సాగాలంటే సిఇసి జ్ఞానేశ్వర్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీతో పాటు





ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలను కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేయించడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు ముమ్మాటికీ అక్రమమని, అప్రజాస్వామికమని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య సూత్రాలను కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టి పారదర్శకమైన ప్రక్రియను చేపట్టే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ కాంగ్రెస్ స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం వీధిపోరాటాలు చేస్తుందని తేల్చిచెప్పింది. ముట్టడి నేపథ్యంలో రాజ్‌భవన్, లోక్ భవన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా భద్రతను పెంచారు.

# కొత్త ఓటు కోసం భారీగా దరఖాస్తులు..

## 4.88 లక్షల అప్లికేషన్లు నమోదు

## ఫామ్-6 దరఖాస్తులు అందజేత

## ఫారం-7 దరఖాస్తు గణాంకాలు వెల్లడి

## నవంబర్ 9న వెలువడే తుది జాబితా

## ఓటర్ల సంఖ్యపై రానున్న స్పష్టత

**హైదారాబాద్, అక్టోబర్ 08 :** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కొత్త ఓటు కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 ఫామ్-6 దరఖాస్తులు అందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అలాగే విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల నుంచి 6,270 ఫామ్-6ఏ దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల వివరాల్లో మార్పులు, చిరునామా సవరణలు వంటి అంశాల కోసం 5,04,782 ఫామ్-8 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనల కోసం ఫామ్-7లు కూడా వేల సంఖ్యలో వచ్చాయి.ఫామ్-7 ద్వారా ఇప్పటికే ఉన్న ఓటరు పేరును తొలగించాలన్న అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనను దాఖలు చేయవచ్చు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా దాఖలైన క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7వ తేదీతో ముగిసింది. వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలను పరిశీలించి నవంబర్ 5వ తేదీ వరకు పరిష్కరించనున్నారు. ఆ తర్వాత నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఎన్నికల జాబితా సవరణకు సంబంధించిన ఈ షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ముందుగానే ప్రకటించింది. జిల్లాల వారీగా చూస్తే కొత్త ఓటు నమోదు కోసం అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ జిల్లా నుంచి వచ్చినట్లు ఎన్నికల కార్యాలయం వెల్లడించింది. హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో 1,93,135 ఫామ్-6 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 29,226 దరఖాస్తులు ఇప్పటికే ఆమోదం పొందినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ జిల్లా నుంచి 4,127 మంది ఎన్ఆర్ఐలు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 ఫామ్-8 దరఖాస్తులు అందాయి. ఓటర్ల తొలగింపు అంశంలో హైదరాబాద్ జిల్లా కూడా చర్చనీయాంశంగా మారింది. ఫామ్-7ల దాఖలాపై హైదరాబాద్ నగరంలో రాజకీయ వివాదం నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఇటీవల బల్క్‌గా సమర్పించిన ప్రీ-ఫిల్డ్ ఫామ్-7ల వ్యవహారం కూడా వెలుగులోకి వచ్చింది. అయితే ఎన్నికల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది ఓటర్ల జాబితాలో ఓటర్ల సంఖ్య గణనీయంగా మారే అవకాశం ఉందని తాజా రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇప్పటికే కోట్లాది మంది ఓటర్ల వివరాలను పరిశీలించి తుది జాబితాలో చేర్చేందుకు అధికారులు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. నవంబర్ 9వ తేదీన వెలువడే తుది జాబితాతో రాష్ట్రంలోని ఓటర్ల సంఖ్యపై స్పష్టత రానుంది. కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నవారు, తమ వివరాల్లో మార్పులు కోరినవారు తుది జాబితా ప్రచురణ తర్వాత.. తమ పేరు, వివరాలు ఓటర్ల జాబితాలో సరిగ్గా నమోదయ్యాయో లేదో పరిశీలించుకోవడం కీలకమని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొంటున్నారు.

ఇటీవల హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం అందించే? ఫారం-7ల బోగస్? పత్రాల కట్టలు లభ్యమవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. అయితే ఇవాళ రాష్ట్ర ఎన్నికల కార్యాలయం (ఎస్?ఈవో) రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫారం-7లపై స్పష్టతనిచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల నుంచి 6,335 ఫారం-?7లు వచ్చినట్లు ఎస్?ఈవో ప్రకటించింది. ముషీరాబాద్ నియోజకవర్గంలో 151 ఫారం-7లుగా రాగా, అందులో 87 తొలగించినట్లు తెలిపింది. గోషామహల్‌లో 222 ఫారం-7లకు గానూ 87 తొలగించినట్లు ఎన్నికల కార్యాలయం స్పష్టం చేసింది. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 6,335 ఫారం-7లు అందగా, ఇప్పటి వరకు 2,066 తొలగించారు. మరోవైపు రాష్ట్రంలో కొత్తగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన ఫారం-6లు అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచే వచ్చినట్లు ఎస్?ఈవో వెల్లడించింది. ఈ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కొత్త ఓటు కోసం మొత్తంగా 1,93,135 దరఖాస్తులు రాగా, అందులో ఇప్పటి వరకు 29,226 అప్లికేషన్లను ఆమోదించింది. ఈ ప్రాంతం నుంచి 4,127 ఎన్ఆర్ఐలు కూడా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఎస్?ఈవో వెల్లడించింది. దీంతో పాటు? జిల్లా పరిధిలో అడ్రస్, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది.

SCHOOL OF
# EDU APPROACH
EDU APPROACH PROFESSIONALS PVT. LTD.
*— Where Excellence Meets Innovation in Education! —*

*Big Dreams. Right Guidance. Brighter Future.*

# JEE | NEET | IIT FOUNDATION
## 2026 - 2027
*Foundation Today, Success Tomorrow!*

FOCUS
DISCIPLINE
CONSISTENCY
SUCCESS

*Learn Practice Grow Succeed*

**ADMISSIONS OPEN**
**NEW ONLINE BATCHES**
Expert Guidance. Concept Clarity. Proven Results.



**YAMSANI SHIVA KUMAR**
Chairman & Chief Mentor – Physics
24+ Years of Excellence in Teaching & Mentoring

- LIVE ONLINE CLASSES
- EXPERT FACULTY
- WEEKLY TESTS
- PERSONALIZED MENTORING
- PERFORMANCE ANALYSIS

## JEE
MAINS & ADVANCED

**WE TEACH**

**PHYSICS**
- Mechanics
- Waves & Optics
- Modern Physics
- Thermodynamics
- Electricity & Magnetism
- Physical Chemistry
- Inorganic Chemistry
- Organic Chemistry

**MATHEMATICS**
- Algebra
- Trigonometry
- Sequence & Series
- Calculus
- Vector 3D
- Coordinate Geometry
- Probability
- Statistics

Concept Building | Problem Solving
PYQ Practice | Mock Tests | Doubt Sessions

## NEET

**WE TEACH**

**PHYSICS**
- Mechanics
- Waves & Optics
- Modern Physics
- Thermodynamics
- Electricity & Magnetism

**CHEMISTRY**
- Physical Chemistry
- Inorganic Chemistry
- Organic Chemistry

**BIOLOGY**
- Botany (Class 11 & 12)
- Human Physiology
- Plant Physiology
- Zoology (Class 11 & 12)
- Genetics & Evolution
- Ecology & Environment

NCERT Based Teaching | Concept Clarity
NEET PYQs | Test Series | Doubt Solving

## IIT FOUNDATION
CLASSES 6 - 10 (ALL BOARDS)

**WE TEACH**

**MATHEMATICS**
- Number System
- Geometry
- Data Handling
- Algebra
- Mensuration
- Logical Reasoning

**SCIENCE**
- Physics Fundamentals
- Life Sciences
- Experiments & Activities
- Chemistry Basics
- Earth & Space

Strong Concepts | Regular Assessments
Olympiad Foundation | Performance Analysis

**OUR PROMISE**
- Conceptual Learning
- Regular Tests & Analysis
- Result Oriented Approach
- Individual Attention
- Holistic Development

*Together for a Brighter Tomorrow*

**Edu Approach Professionals Pvt. Ltd.**
+91 94904 55545
eduapproach@gmail.com
www.schoolofeduapproach.com

SCAN TO KNOW MORE

**TAKE THE RIGHT STEP TOWARDS YOUR DREAM!**
*We Guide. You Achieve.*

CALL / WHATSAPP NOW
# 94904 55545
WhatsApp for Enquiries

SCAN TO ENQUIRE

GUIDING MINDS | BUILDING FUTURES | CREATING POSSIBILITIES

# జూరాల కాలువకు నీరొదిలిన రైతులపై కేసు

**14 మంది అన్నదాతలపై ఎఫ్ఐఆర్ నమోదు**

**ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడన పాలన**

**సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి**

**అందుకే రైతులు జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళన**

**రైతులపై కేసులు పెట్టడం హేయమైన చర్య**

**రైతులపై కేసుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం**

**కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**



**హైదారాబాద్, అక్టోబర్ 08 :** జూరాల ఎడమగట్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసుకున్న రైతులపై అమరచింత పోలీసులు కేసు నమోదు చేశారు. జూరాల ప్రాజెక్టు అధికారుల ఫిర్యాదుతో 14 మంది రైతులపై ఎఫ్?ఐఆర్ దాఖలు చేశారు. పంటలు ఎండుతున్నందున కాలువలకు నీటిని విడుదల చేయాలంటూ గత నెలలో స్థానిక గ్రామాల రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో సెప్టెంబర్ 19న ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ ధ్వంసం చేసి బలవంతంగా నీటిని విడుదల చేసుకున్నారు. దీంతో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు అధికారుల విధులకు ఆటంకం కలిగించారంటూ ప్రాజెక్ట్? నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సమీవుల్లా అమరచింత ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఆరేపల్లి, మూలమల్ల, క్యాతెపల్లి తదితర గ్రామాల రైతులు భారీగా గుమిగూడి జూరాల ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ యాక్సెస్ డోర్లు, సెక్యూరిటీ ఫాస్టెనింగ్?లు సైతం పగులగొట్టినట్లు డీఈఈ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్?లోకి అనుమతి లేకుండా చొరబడి లెఫ్ట్ కెనాల్ గేట్లను బలవంతంగా ఎత్తి, నీటిని విడుదల చేయడంతో దాని స్క్రూరాడ్లు వంగిపోయినట్లు తెలిపారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేసినందుకు కారకులపై తగిన చర్యలు తీసుకోవాలని డీఈఈ తన ఫిర్యాదులో వెల్లడించారు. ఈ మేరకు ప్రాపర్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై పార్వతి తెలిపారు. అలాగే జూరాల ప్రాజెక్టు నుంచి నీరు వదలాలంటూ సెప్టెంబర్ 21న నిరసన చేపట్టిన బీఆర్?ఎస్, బీజేపీ నేతల పైన కూడా కేసులు నమోదయ్యాయి. మరోవైపు తెలంగాణలో జూరాల సాగునీటి అంశం మరోసారి తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయంటూ జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళనకు దిగిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వనపర్తి జిల్లా పరిధిలోని జూరాల కాలువకు నీటిని విడుదల చేసుకున్న 14 మంది రైతులపై కేసులు నమోదైనట్లు అమరచింత ఎస్సై స్వాతి వెల్లడించారు. ప్రాజెక్టు ఇరిగేషన్ డీఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రైతులపై కేసులు నమోదు చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. పంటలు ఎండిపోతుంటే సాగునీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు పెట్టడం సరికాదని విమర్శించారు. రైతులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాగునీరు అందక పంటలు



ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ రైతులు, వివిధ పార్టీల నాయకులు జూరాల ప్రాజెక్టు వద్ద ఆందోళన చేపట్టారు. అధికారులను నీటిని విడుదల చేయాలని కోరినా స్పందన లేకపోవడంతో సెప్టెంబర్ 19వ తేదీన సాయంత్రం కొందరు రైతులు స్వయంగా గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 19, 20వ తేదీల్లో జరిగిన ఆందోళనలకు సంబంధించి కేసులు నమోదు అయ్యాయి. జూరాల నుంచి సాగునీరు విడుదల చేయాలని సెప్టెంబర్ 21వ తేదీన జమ్మిచేడు వద్ద ధర్నా చేసిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులపైనా కేసులు నమోదు చేశారు. రైతులపై కేసులు నమోదు చేయడంపై హరీశ్‌రావు తన ఎక్స్ అకౌంట్ ద్వారా స్పందించారు. కళ్ల ముందే పంటలు ఎండిపోతుంటే వాటిని కాపాడుకునేందుకు జూరాల నీటిని విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై కేసులు పెట్టడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. 'కళ్ల ముందే ఎండుతున్న పంటలకు జూరాల నీటిని విడుదల చేయాలని ఆందోళన బాట పట్టిన రైతులపై కేసులు నమోదు చేయడం అత్యంత హేయమైన చర్య' అని హరీశ్‌రావు ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని హరీశ్ రావు ఆరోపించారు. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే కడుపు మండిన రైతులు రోడ్డెక్కి ప్రశ్నిస్తే వారిపై కేసులు ఎలా పెడతారని ఆయన నిలదీశారు. జూరాల నీటిని విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. ఇంజినీర్లతో రైతులపై కేసులు పెట్టించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. కృష్ణా నదిలో నీటి ప్రవాహాలు ఉన్న సమయంలో నీటిని లిఫ్ట్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని హరీశ్‌రావు ఆరోపించారు. నీటిని సద్వినియోగం చేసుకోకుండా వదిలేయడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని ఆయన అన్నారు. 'తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సాగునీరు, విద్యుత్ సమస్యలపై రైతులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కేసులు పెట్టడం సరికాదన్నారు. 'ఇది ప్రజా పాలననా.. లేక ప్రజా పీడననా?' అంటూ హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా ఇదే వైఖరిని కొనసాగిస్తే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జూరాల ఆయకట్టు రైతులపై కేసులు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి కూడా ఖండించారు. జూరాల డ్యాం వద్ద ఉద్రిక్త పరిస్థితులకు ప్రభుత్వ వైఖరే కారణమని ఆయన విమర్శించారు. కృష్ణా జలాలను ప్రభుత్వం సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే రైతులు ఆందోళనకు దిగాల్సి వచ్చిందని లక్ష్మారెడ్డి ఆరోపించారు. పంటలు ఎండిపోతుంటే రైతులు ఆవేదనతో ధర్నా చేస్తే వారిపై కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. రైతులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# దుబ్బాకలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇటుక ట్రాక్టర్ ఢీకొన్న కారు. ఒకరు మృతి, నలుగురికి సీరియస్!**

**దుబ్బాక, అక్టోబర్ 08 :** దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామ శివారులో గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సిద్దిపేట--రామాయంపేట హైవేపై కారు, ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్బర్‌పేట--భూంపల్లి మండలంలోని అక్బర్‌పేట నుంచి ఇటుకల లోడుతో ఓ ట్రాక్టర్ హబ్షీపూర్ వైపు వెళ్తుండగా.. సిద్దిపేట నుంచి రామాయంపేట వైపు వెళు న్న కారు ఎదురుగా వచ్చింది. హబ్షీపూర్ చౌరస్తా సమీపంలోని జాతీయ రహదారి 765 డీజీపై రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. పల్టీలు కొడుతూ రోడ్డు పక్కన పడిపోయింది. ప్రమాద తీవ్రతకు కారు తీవ్రంగా దెబ్బతిన్నది. ఢీకొన్న వెంటనే కారు డ్రైవర్ తీవ్ర గాయాలతో వాహనంలోనే చిక్కుకుపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కారులో ఉన్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని క్షతగాత్రులను బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామ శివారులో గురువారం (అక్టోబర్ 08) సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సిద్దిపేట--రామాయంపేట హైవేపై కారు, ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్బర్‌పేట--భూంపల్లి మండలంలోని అక్బర్‌పేట నుంచి ఇటుకల లోడుతో ఓ ట్రాక్టర్ హబ్షీపూర్ వైపు వెళ్తుండగా.. సిద్దిపేట నుంచి రామాయంపేట వైపు వెళ్తున్న కారు ఎదురుగా వచ్చింది. హబ్షీపూర్ చౌరస్తా సమీపంలోని జాతీయ రహదారి 765 డీజీపై రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. పల్టీలు కొడుతూ రోడ్డు పక్కన పడిపోయింది. ప్రమాద తీవ్రతకు కారు తీవ్రంగా దెబ్బతిన్నది. ఢీకొన్న వెంటనే కారు డ్రైవర్ తీవ్ర గాయాలతో వాహనంలోనే చిక్కుకుపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కారులో ఉన్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని క్షతగాత్రులను బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దుబ్బాక పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో గాయపడిన నలుగురిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. అతివేగమా.. డ్రైవింగ్‌లో నిర్లక్ష్యమా.. లేక మరేదైనా కారణమా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి పూర్తి వివరాలతో పాటు క్షతగాత్రుల వివరాలు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి సమాచారం పోలీసులు వెల్లడించాల్సి ఉంది. ఈ ఘటనతో హబ్షీపూర్ పరిసరాల్లో విషాదం నెలకొంది.

# తీవ్ర మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**మెదక్, అక్టోబర్ 08 :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య కాపురానికి తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ కు ఆరు సంవత్సరాల క్రితం సిద్దిపేట జిల్లా చిల్లసారం (క్షీరసాగర్) గ్రామానికి చెందిన మౌనికతో వివాహం జరిగింది. వీరికి నాలుగేళ్ల కుమార్తె ఉంది. కుటుంబ కలహాల కారణంగా సుమారు రెండేళ్ల క్రితం మౌనిక తన పుట్టింటికి వెళ్లినట్లు సమాచారం. అప్పటి నుంచి ఆమె తిరిగి భర్త వద్దకు రాకపోవడంతో వెంకటేష్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 30న ఇంటి సమీపంలోని పొలంలో చెట్టుకు ఉరేసుకున్నాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకటేష్ ఎంతకీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లి బయటకు వెళ్లి చూడగా..చెట్టుకు వేలాడుతూ కనిపించాడు.కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆర్‌పీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న వెంకటేష్ మంగళవారం రాత్రి మృతి చెందాడు. దీంతో కుటుంబంలో విషాదం నెలకొంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. కుటుంబ సమస్యలు, ఒత్తిడి లేదా వ్యక్తిగత కష్టాల కారణంగా ఎవరైనా తీవ్రంగా బాధపడుతున్నట్లయితే వారిని ఒంటరిగా వదిలేయకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు వెంటనే అండగా నిలవడం చాలా ముఖ్యం. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అత్యవసర సేవలను సంప్రదించాలని పోలీసులు, మానసిక ఆరోగ్య నిపుణులు సూచిస్న?్నారు.

# రామగుండంలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

**ఈనెల 14న నిర్వహించేందుకు భారీ ప్లాన్**

**హైదారాబాద్, అక్టోబర్ 08 :** సింగరేణి బొగ్గు గని కార్మికుల సమస్యలపై పోరాటం చేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని.. అందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈనెల 14వ తేదీన రామగుండంలో ' సింగరేణి కార్మిక గర్జన ' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతాలకు చెందిన పార్టీ నేతలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ప్రతినిధులతో హరీశ్‌రావు సమావేశమై మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి.. సంస్థ ఆర్థిక పరిస్థితి, కార్మికుల సమస్యలు, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై వారితో హరీశ్ రావు చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. కార్మికుల డిమాండ్ల సాధన కోసం ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు రావాల్సిన వాటాను పూర్తిగా చెల్లించాలని హరీశ్‌రావు ప్రధానంగా డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన కార్మిక కుటుంబ సభ్యులకు డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని, క్రమం తప్పకుండా మెడికల్ బోర్డులు నిర్వహించాలని కోరారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని.. సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కూడా హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిందంటూ హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తన వాదనకు సంబంధించి 2023-24లో 70 మిలియన్ టన్నులుగా ఉన్న బొగ్గు ఉత్పత్తి.. 2025-26లో 58 మిలియన్ టన్నులకు తగ్గిందని పేర్కొన్నారు. పరిపాలనా నిర్ణయాలు, టెండర్లు, కాంట్రాక్టు వ్యవహారాల కారణంగానే ఉత్పత్తి తగ్గిందని ఆయన ఆరోపించారు. సింగరేణి కార్మికుల ఇళ్ల హక్కుల అంశాన్ని కూడా ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 76 కింద మిగిలిన అర్హులైన కార్మికులకు సేల్ డీడ్‌ల ద్వారా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి సంస్థకు సంబంధించిన ప్రైవేటీకరణ చర్యలను వ్యతిరేకిస్తామని తెలిపారు. రామగుండంలో జరగనున్న ఈ సభ ద్వారా సింగరేణి కార్మికుల సమస్యలను రాష్ట్రస్థాయిలో మరింతగా ప్రస్తావించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. మరోవైపు, సభకు పెద్ద సంఖ్యలో కార్మికులు, సింగరేణి ప్రాంత ప్రజలు తరలివచ్చేలా పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 14వ తేదీన సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని జీఎం కార్యాలయ మైదానంలో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# ఆన్ కార్సన్‌కు 2026 సాహిత్య నోబెల్..!

**కెనడా రచయిత్రిని వరించిన నోబెల్**

**సాహిత్య హద్దులను చెరిపేసిన రచయిత్రి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 08 :** కెనడాకు చెందిన ప్రముఖ కవయిత్రి, వ్యాసకర్త, అనువాదకురాలు, పండితురాలు ఆన్ కార్సన్‌కు 2026 సాహిత్య నోబెల్ బహుమతి దక్కింది. కవిత్వం, వ్యాసం, అనువాదం, ప్రాచీన సాహిత్యం, కల్పనా రచనల మధ్య ఉన్న సరిహద్దులను చెరిపేస్తూ ప్రత్యేకమైన శైలిని అభివృద్ధి చేసినందుకు ఆమెకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. 1950లో టొరంటోలో జన్మించిన కార్సన్.. చిన్నప్పటి నుంచే ప్రాచీన గ్రీకు సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్నారు. టొరంటో విశ్వవిద్యాలయంలో క్లాసిక్స్ చదివి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రాచీన గ్రీకు సాహిత్యం, పురాణాలు ఆమె రచనల్లో కీలక పాత్ర పోషించాయి. కవయిత్రిగానే కాకుండా అనువాదకురాలిగా, వ్యాసకర్తగా, అధ్యాపకురాలిగా కూడా ఆమె విశేష గుర్తింపు పొందారు. కార్సన్ రచనా ప్రత్యేకతకు 'ఆటోబయోగ్రఫీ ఆఫ్ రెడ్' మంచి ఉదాహరణ. 1998లో వెలువడిన ఈ పద్య నవల ప్రాచీన గ్రీకు పురాణంలోని గెరియాన్ కథ ఆధారంగా రూపొందింది. హెరాకిల్స్ చేతిలో హతమైన రెక్కల రాక్షసుడి కథను కార్సన్ ఒక సున్నితమైన యువకుడి ప్రేమ, ఎదుగుదల, వ్యక్తిత్వ అన్వేషణ కథగా మలిచారు. అలాగే ఎలెక్ట్రా, సాఫో వంటి ప్రాచీన గ్రీకు రచనలను అనువదించడం ద్వారా తన శాస్త్రీయ పాండిత్యాన్ని సృజనాత్మక రచనతో మేళవించారు. 2026 నోబెల్ రేసులో కార్సన్ పేరు ముందంజలోనే ఉంది. సాహిత్య ప్రక్రియల మధ్య గీతలను ప్రశ్నిస్తూ దశాబ్దాలుగా సాగించిన ప్రయోగాత్మక రచనకు ఈ పురస్కారం అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది. ఇప్పటివరకు అన్నే కార్సన్ రచనలు, అనువాదాలకు సంబంధించి 20కిపైగా పుస్తకాలు ప్రచురితమయ్యాయి. గ్రిఫిన్ పోయెట్రీ ప్రైజ్, లానన్ లిటరరీ అవార్డు వంటి పలు ప్రతిష్ఠాత్మక సాహిత్య పురస్కారాలను ఆమె అందుకున్నారు. ఇప్పుడు నోబెల్ సాహిత్య పురస్కారం కూడా ఆమె ఖాతాలో చేరింది. 2025లో హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కైకి నోబెల్ సాహిత్య పురస్కారం లభించింది. ఆయన రచనల్లో కనిపించిన వినూత్నతకు ఈ గౌరవం దక్కింది. తాజాగా 2026లో అన్నే కార్సన్ ఈ అవార్డును అందుకున్నారు. 1901 నుంచి 2025 వరకు నోబెల్ సాహిత్య పురస్కారం 118 సార్లు ప్రకటించగా, మొత్తం 122 మంది ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఇప్పటివరకు 18 మంది మహిళలు నోబెల్ సాహిత్య పురస్కారం పొందారు. 1909లో స్వీడన్‌కు చెందిన సెల్మా లాగర్‌లెఫ్ ఈ అవార్డు అందుకున్న తొలి మహిళగా నిలిచారు. ఈ ఏడాది నోబెల్ పురస్కారం కింద 12 మిలియన్ స్వీడిష్ క్రోనాలు, భారత కరెన్సీలో రూ.11 కోట్లకు పైగా నగదు బహుమతి అందనుంది. ఒక విభాగంలో ఒకరి కంటే ఎక్కువ మంది విజేతలు ఉంటే ఈ మొత్తాన్ని సమానంగా పంచుతారు. ఇక నోబెల్ పురస్కారాల ప్రకటనల్లో భాగంగా శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించనున్నారు. అక్టోబర్ 12న అర్థశాస్త్రంలో నోబెల్ స్మారక పురస్కారాన్ని ప్రకటించనున్నారు.

# క్షమాగుణం వల్లే దేశంలో పెరుగుతున్న నేరాలు

**క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి**

**సుప్రీం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 08 :** మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చే విషయంలో సుప్రీంకోర్టు క్షమా గుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయని, దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాలని దేశ అత్యున్నత న్యాయస్థానం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారు. గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేవని అన్నారు. ఎందుకంటే ఆ రోజుల్లో హత్యలు చాలా అరుదుగా జరిగేవని, కానీ ప్రస్తుత రోజుల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మర్డర్ కేసులో మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చుకున్న ఒక ఖైదీని ముందస్తుగా విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ వ్యాఖ్యలు చేశారు. 'సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఒక తండ్రి తన సొంత పెద్ద కుమార్తెపై అత్యాచారం చేసి, ఆమెను హత్య చేశాడు. ఆ కేసులో అతడి భార్య ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా నిందితుడికి జీవిత ఖైదు పడింది. కొన్నేళ్ల తర్వాత ఆ నిందితుడు పెరోల్‌పై బయటకు వచ్చి తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు పగతో భార్యను (చిన్న కూతురి కళ్ల ముందే) దారుణంగా హత్య చేశాడు. చిన్న కుమార్తె ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా అతడికి కోర్టు మరణశిక్ష విధించింది. అయితే, ఆ నిందితుడు చిన్న కూతురిని చంపలేదనే కారణంతో సుప్రీంకోర్టు అతడి మరణశిక్షను కాస్త మళ్లీ జీవిత ఖైదుగా తగ్గించింది. అందుకే సుప్రీంకోర్టు క్షమించే గుణానికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిందే' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా పేర్కొన్నారు. మరోవైపు, దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇటీవల కాలంలో జరిగిన అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని దిల్లీలో నేరాలను గుర్తించడం, నివారించే అవసరాన్ని వివరించింది. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని దిల్లీ పోలీసులు, రవాణా శాఖ, స్థానిక పరిపాలన యంత్రాంగానికి ఆదేశించింది. అలాగే ప్రజా రవాణా వాహనాల డ్రైవర్లు, సహాయకులను కఠినంగా తనిఖీ చేయాలని సూచించింది. అవసరమైన అనుమతులు లేకుండా పనిచేస్తున్న అనధికార మద్యం దుకాణాలు, సంస్థలను గుర్తించి చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను నవంబర్ 16కు వాయిదా వేసింది. కాగా, ఈ కేసు విచారణ సందర్భంగా మహిళలపై నేరాలకు సంబంధించి ఇటీవలే దేశ అత్యున్నత న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. నేరాలకు పాల్పడే గూండాల మనసుల్లో భయం సృష్టించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ముఖ్యంగా దిల్లీలోని కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో మహిళలకు భద్రత లేదనే భావన ఉందని పేర్కొంది. దిల్లీలో అసాంఘిక శక్తులు లైంగిక నేరాలకు పాల్పడకుండా నిరోధించడానికి కఠినమైన చర్యలు, మరింత పటిష్టమైన పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని దిల్లీ పోలీసులను కోరింది. మహిళలు, బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే సామాజిక వ్యతిరేక శక్తులను నిరోధించడానికి దిల్లీలో మరింత కఠినమైన, పటిష్టమైన పోలీస్ వ్యూహం అవసరమని స్పష్టం చేసింది.

# సీఈసీ రాజీనామా చేయాల్సిందే

## మహాత్మా.. మోదీ, జ్ఞానేశ్‌లకు సద్బుద్ధి ప్రసాదించు!.

**రాజ్ ఘాట్ వద్ద ఇండి కూటమి వినూత్న నిరసన..**
**మహాత్ముడికి నివాళి అర్పించి.. 2 గంటలు ధర్నా**
**మోదీ, అమిత్, మోహన్ భాగవత్, జ్ఞానేశ్ కుట్రలతో దేశాన్ని హైజాక్ చేశారు**
**వారికి శిక్షపడటం ఖాయం: రాహుల్ గాంధీ**
**ఇండి కూటమి ఎంపీలకు రెస్టారెంట్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన కాంగ్రెస్**
**అక్కడి నుంచి రాజఘాట్కు వెళ్లిన నేతలు**
**పోలీసులపై దాడి చేశారంటూ రాహుల్, ప్రియాంక, నేతలపై మూడు కేసులు**
**నమోదు సీఈసీ జ్ఞానేశ్‌కు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత**



**న్యూఢిల్లీ :** 'ఓ బాపూ ప్రధాని మోదీ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్లకు మంచి బుద్ధిని ప్రసాదించు' అంటూ మహాత్మాగాంధీ సమాధి రాజ్ ఘాట్ వద్ద ఇండి కూటమి నేతలు వినూత్నంగా నిరసన చేపట్టారు. గురువారం మూడు బస్సుల్లో ర్యాలీగా రాజట్కు వచ్చిన ఇండి కూటమి ఎంపీలు, నేతలు.. మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. కొంతసేపు మౌనంగా బైఠాయించారు. అనంతరం బీజేపీ ఓటుచోరికి పాల్పడుతోందని ఆరోపిస్తూ సుమారు. రెండు గంటల పాటు ధర్నా చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్కుమార్ ను తొలగించాలంటూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళన గురువారంతో మూడో రోజుకు చేరుకుంది. కాగా, ఈ అంశంలో ఇండి కూటమి నేతలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసేందుకు అపాయింట్మెంట్ కోరారు. కానీ రాష్ట్రపతి కార్యాలయం ఇంకా సమ యాన్ని కేటాయించలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు.

### మూడో రోజు విందు.. నిరసనలు..

సీఈసీ జానేన కుమార్ను తొలగించాలంటూ ప్రతి పక్ష ఇండి కూటమి చేపట్టిన ఉద్యమానికి విందు రాజకీయాలతో ఊపు తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. బుధవారం ప్రతిపక్షాల ఎంపీలకు సాగరత్న హోటల్లో విందు ఇచ్చి, తర్వాత అంతా కలిసి ఆందోళనకు వెళ్లిన తరహాలోనే.. గురువారం కూడా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విందు ఇచ్చారు. సెంట్రల్ ఢిల్లీలోని కనాట్ ప్లేస్లో మోయెట్స్ రెస్టారెంట్లో ఇండి కూటమి ఎంపీలు, నేతలకు మధ్యాహ్న భోజనం "ఏర్పాటు చేశారు. అనంతరం మూడు బస్సుల్లో రాజ్ మాటకు బయలుదేరారు. బుధవారం గైర్హాజరైన ఎస్సీ, "శివ సేన యూబీటీ, ఎన్సీ పీ-ఎన్సి నేతలు గురువా రం విందుకు హాజరై, ఆందోళనలో పాల్గొన్నారు. ఇందులో ఖర్గే, రాహుల్ గాంధీ. ప్రియాంక కేసీ వేణుగోపాల్. జైరాం రమేశ్ మరికొందరు కాంగ్రెస్ ఎంపీలతోపాటు టీఎంసీ, ఎస్పీ, సీపీఎం, సీపీఐ, అరేడీ ఎంపీలు, సీఎం. రేవంతరెడ్డి, డిప్యూటీ సీఎం భటి, హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుకు కూడా విందులో పాల్గొన్నారు.

### రాహుల్, ప్రియాంకపై 3 కేసులు నమోదు

బుధవారం ఢిల్లీలోని షాంగ్రీలా హోటల్ సమీ సంలో పోలీసులపై దాడి చేశారంటూ రాహుల్, ప్రియాంక, మరికొందరు నేతలపై ఢిల్లీ పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. మంగళవారం అనుమతి లేకుండా ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి ప్రవేశించడం, అధికారిక విధులను అడుకోవడం, పోలీ సులపై దాడి, దురుసుగా ప్రవర్తించడం తదితర ఆరో పణలపై ఎస్ఐఆర్లు నమోదుచేశారు.

### రాహుల్ మహిళా పోలీసును అనుచితంగా తాకారు: బీజేపీ

ఇండి కూటమి నిరసనల సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక పోలీసులతో అనుచితంగా ప్రవర్తించారని బీజేపీ అధికార ప్రతినిధులు ప్రదీప్ భండారీ, సిద్ధార్ యాదవ్ ఆరోపించారు. రాహుల్ గాంధీ ఓ మహిళా కానిస్టేబులు అనుచితంగా తాకారని, ప్రియాంకా గాంధీ ఓ మహిళా పోలీసు అధికారిని కడుపులో కొట్టారని.. కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులను కింద పడేసి, కాళ్లతో తన్నారన్నారు.

### ఆ నలుగురికీ శిక్ష పడుతుంది: రాహుల్

మోదీ, అమిత్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేవరకు తమ పోరాటం ఆపే ప్రసక్తే లేదని, ఆయనను తప్పించడం మినహా ప్రధాని చేసేదేమీ లేదని రాహుల్గాంధీ స్పష్టం చేశారు. దేశంలో పవిత్రమైన ఓటు హక్కు కోసమే తాము పోరాడున్నామని చెప్పారు. "300 మంది ఎంపీలం ప్రశాంతంగా ఆందోళన చేయాలను కుంటున్నాం. మొదటి రోజు ఎన్నికల సంఘం కార్యాల యానికి వెళుతుంటే అడ్డుకున్నారు. నిన్న జంతర్మం తరకు వెళుతుంటే ఆపేశారు. మా వాళ్లను కొట్టారు. వాళ్లకు శిక్షపడుతుంది. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేం దుకు ప్రధాని మోదీ, అమిత్, మోహన్ భాగవత్, జ్ఞానేశ్ కుమార్ కుట్రలు చేస్తున్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి ఓటు చోరీకి పాల్పడ్డారు. కుట్రలతో దేశాన్ని హైజాక్ చేశారు. వారిని న్యాయస్థానం ముందు నిలబెడతాం. వారికి శిక్షపడటం ఖాయం..." అని రాహుల్ పేర్కొన్నారు. కాగా, విపక్షాల ఆందోళ నలు, కాక్రోచ్ జనతా పార్టీ ఈ నెల 10వ తేదీ నుంచి నిరసనలకు దిగుతున్న నేపథ్యంలో కేంద్రం ఢిల్లీలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేసింది. ఢిల్లీ పోలీసులతో పాటు 221 కంపెనీల పారామిలటరీ దళాలను రంగం లోకి దింపింది.

### సీఈసీ జ్ఞానేశ్కుమార్కు భద్రత పెంపు

ఇండి కూటమి ఆందోళనలు, కాక్రోచ్ పార్టీ కూడా నిరసనలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో సీఈసీ జ్ఞానే శు క్మార్కు కేంద్రం భద్రతను మరింత పెంచింది. ఇప్పటికే ఆయనకు అత్యుత్తమమైన జెడ్ ప్లస్ భద్రత ఉండగా.. సిబ్బందిని మరింత పెంచారు. సీఆర్పీఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందిని జోడించారు.

# బీజేపీ వ్యతిరేక ఓట్లు తొలగించే కుట్ర

### సర్ ప్రక్రియతో ఆ కుట్రకు తెరతీసారు
### అభిజీత్ దీప్కే, ధ్రువ్ రాఠీ, ప్రకాశ్ రాజ్

**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కొద్ది రోజులుగా ఈ సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, ఇతర ప్రతిపక్ష పార్టీలు సహా కాక్రోచ్ జనతా పార్టీ, ఇతర పౌర సమాజ సంఘాలు నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసే వర్గాల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడానికే ఈ సర్ ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ, ఇతర పౌర సమాజ ప్రతినిధులతో కలిసి బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కులో 'పీపుల్స్ ట్రైబ్యునల్' పేరిట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభిజీత్ దీప్కే సహా ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ, నటుడు, కార్యకర్త అయిన ప్రకాశ్ రాజ్– ఎన్నికల సంఘం తీరుపై విరుచుకుపడ్డారు. సర్ ప్రక్రియను తీవ్రంగా విమర్శించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కొందరు తాము బతికే ఉన్నాయని చూయించేందుకు ఈ కార్యక్రమానికి వచ్చారని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే వారిలో కొందరిని వేదికపైకి తీసుకొచ్చి 'వారు భౌతికంగా చనిపోలేదు. కానీ మన దేశంలో ప్రజాస్వామ్యం చనిపోతోంది.' అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లు, ఇంకా ఒక్క కర్ణాటకలోనే దాదాపు కోటి ఓట్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఓట్లను తొలగించి, దొంగిలించి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. ప్రధాని, ఎన్నికల సంఘం కలిసి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారని అన్నారు. మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలతోనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల సంఘం అధికారులు ఓట్లు తొలగిస్తున్నారని విమర్శలు చేశారు. ఇదే సమయంలో రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా దక్షణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని కూడా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని అడ్డుకోవాలని దీప్కే పిలుపునిచ్చారు. ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ మాట్లాడుతూ– తాను ఏ రాజకీయ పార్టీ తరఫున ఈ కార్యక్రమానికి రాలేదని, కేవలం సాధారణ పౌరుడిగా పాల్గొన్నట్లు తెలిపారు. అలానే ఓట్ల చోరీ అనేది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన సమస్య కాదని, ప్రతి పౌరుడికీ సంబంధించిన అంశమని వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పూర్తిగా లోపించాయని, ఓటరు జాబితా నుంచి పేర్లను ఇష్టారాజ్యంగా తొలగించడం, కొత్తగా చేర్చడం చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం కోర్టు ఆదేశించే వరకు బిహార్లో తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాల్ని ఎన్నికల సంఘం ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. బంగాల్లోనూ ఎన్నికలకు ముందు సుమారు 70 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించి, ఫలితాల తర్వాత మళ్లీ చేర్చారని ధ్రువ్ రాఠీ ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. నటుడు, కార్యకర్త ప్రకాశ్ రాజ్ కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రక్రియతో ఓట్ల తొలగింపు కేవలం ఓటు హక్కుపై దాడి మాత్రమే కాదని, ఇది దేశ ప్రజల ఆత్మగౌరవంపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. 'మా పోరాటం కేవలం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతోనే ఆగిపోదు. ఒక వ్యక్తి స్థానంలో మరో వ్యక్తి వచ్చినా ఎలాంటి మార్పు ఉండదు. ఈ సర్ ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలి.' అని ప్రకాశ్ రాజ్ డిమాండ్ చేశారు. గిరిజనులు, ముస్లింలు, పేదలు, ఇతర మైనారిటీ వర్గాల ఓటర్లనే లక్ష్యంగా చేసుకొని వారి ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక నిరసనకారులు తమ ఆందోళనలను శాంతియుతంగా కొనసాగించాలని, పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు వారి తరఫున తాము పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

# వ్యాపారులకు భారీ ఊరట..

**పన్ను అధికారులకు అరెస్ట్ అధికారం రద్దు**
**ప్రాసిక్యూషన్ పరిమితి రూ. 5 కోట్లకు పెంపు**
**ఇ-కామర్స్ వ్యాపారులకు జరిమానా తగ్గింపు**
**ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పై అధ్యయనానికి కమిటీ**
**జీఎస్టీ నిభంధనల్లో సంచలన మార్పులు**
**జీఎస్టీ రేట్లలో ఊరట.. ఈసారి లేని మార్పులు**
**57వ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు!**

**న్యూఢిల్లీ :** జీఎస్టీ కౌన్సిల్ గురువారం (అక్టోబర్ 08) ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించింది. ఈ కౌన్సిల్ ఒక కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, జీఎస్టీ కింద ఎటువంటి అరెస్టులు జరగవు. జీఎస్టీ కింద అరెస్టు చేసే అధికారాన్ని కౌన్సిల్ పూర్తిగా తొలగించింది. అలాగే, ప్రాసిక్యూషన్ పరిమితిని రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు పెంచింది. జీఎస్టీ విధానంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఢిల్లీలోని భారత్ మండపంలో గురువారం జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన అమలు, ప్రాసిక్యూషన్ నిబంధనలపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా జీఎస్టీ అధికారులకు ఉన్న అరెస్ట్ అధికారాలను తొలగిస్తూ.. కౌన్సిల్ నిర్ణయించింది. దీంతో జీఎస్టీ ఉల్లంఘనలకు సంబంధించి పన్ను అధికారులు నేరుగా అరెస్ట్ చేసే అవకాశం ఇక ఉండదు. ఇప్పటివరకు తీవ్రమైన పన్ను ఎగవేత, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వంటి కొన్ని కేసుల్లో జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేసే అధికారం ఉంది. ఈ అధికారాన్ని పరిమితం చేయడం ద్వారా సాధారణ పన్ను వివాదాలు, వ్యాపార సంబంధిత పొరపాట్లు క్రిమినల్ చర్యల స్థాయికి వెళ్లకుండా చూడాలనే ఉద్దేశంతో సంస్కరణలు తీసుకొచ్చింది కేంద్రం. పన్ను బకాయిల వసూలు, వడ్డీ, జరిమానాల విధింపు వంటి ఇతర చర్యలు మాత్రం కొనసాగుతాయి. అదే సమయంలో జీఎస్టీ కింద ప్రాసిక్యూషన్ ప్రారంభించే పరిమితిని కూడా భారీగా పెంచారు. ఇప్పటివరకు రూ. 1 కోటి పన్ను ఎగవేతకు సంబంధించిన కేసుల్లో ప్రాసిక్యూషన్ ప్రారంభించే అవకాశం ఉండగా.. ఇకపై ఆ పరిమితిని రూ. 5 కోట్లకు పెంచారు. అంటే రూ. 5 కోట్లకు లోబడిన పన్ను ఎగవేత కేసుల్లో క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు వెళ్లే అవకాశం తగ్గనుంది. ఈ మార్పులను పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయడం, వ్యాపార సంస్థలపై అనవసరమైన చట్టపరమైన ఒత్తిడిని తగ్గించడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో కొత్త సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. జీఎస్టీ 2.0లో భాగంగా కేవలం అరెస్ట్, ప్రాసిక్యూషన్ నిబంధనలే కాకుండా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వ్యవస్థలో మార్పులు, రిఫండ్లను వేగవంతం చేయడం, వివాదాలను తగ్గించడం వంటి పలు అంశాలపై కూడా కౌన్సిల్ దృష్టి సారించింది. మొత్తంగా చూస్తే, జీఎస్టీ అమలులో కఠినమైన క్రిమినల్ చర్యల కంటే పన్ను వసూళ్లు, అనుసరణ, సులభమైన వ్యాపార విధానాలకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా తాజా నిర్ణయాలు ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఈ మార్పులు పూర్తిగా అమల్లోకి రావడానికి అవసరమైన చట్టపరమైన సవరణలు, తదుపరి ప్రక్రియ కూడా కీలకం కానున్నాయి.

# మారుమూల పల్లెలకూ బ్యాంకులు, ఆసుపత్రులు

### టెలికాం రంగంలో సరికొత్త విప్లవం తెచ్చాం
### 'డిజిటల్ ఇండియా'తో టెక్నాలజీ అందుబాటులోకి
### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
### ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన మోదీ

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న 10వ ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ భారత టెలికాం, డిజిటల్ రంగాల ప్రగతిని సమగ్రంగా వివరించారు. కరోనా సంక్షోభ సమయంలోనూ వెనకడుగు వేయకుండా టెలికాం సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు బలంగా తీసుకెళ్లామని చెప్పారు. డిజిటల్ కనెక్టివిటీ ఆధారంగానే పల్లెల్లో ఉండే ప్రజల ముంగిటకు బ్యాంకింగ్, వైద్యం సహా కీలకమైన ప్రభుత్వ సేవలను చేర్చడం సాధ్యమైందని స్పష్టం చేశారు. విప్లవాత్మక టెలికాం సంస్కరణల ద్వారా దేశంలో పారదర్శక పాలనను మరింత బలోపేతం చేశామని, పేదలకు అందాల్సిన సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనం పక్కదారి పట్టకుండా కాపాడగలిగామని తెలిపారు. వ్యవస్థల్లో తీసుకొచ్చిన ఈ మార్పులను ఎవరు వ్యతిరేకించినా సంస్కరణల ప్రయాణం ఆగబోదని స్పష్టం చేశారు.దేశంలో టెలికాం మౌలిక వసతులు ఊహించని రీతిలో విస్తరించాయని మోదీ వెల్లడించారు. దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ నెట్‌వర్క్ చేరుకుందని, ప్రస్తుతం 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు నిరంతరం సేవలందిస్తున్నాయని తెలిపారు. 2022 నాటి పరిస్థితులతో పోలిస్తే దేశంలో మొబైల్ ఇంటర్నెట్ వేగం ఏకంగా పది రెట్లు పెరగడం గర్వకారణమని చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఇన్వెస్ట్', 'ఇన్నోవేట్' నినాదాలతో మొబైల్స్, టెలికాం పరికరాల తయారీలో భారత్ ప్రపంచ కేంద్రంగా అవతరిస్తోందని కొనియాడారు. డిజిటల్ సేవలు పెరుగుతున్న కొద్దీ ఫోన్ సెక్యూరిటీ, నెట్‌వర్క్ భద్రతను పటిష్ఠం చేయడం అత్యవసరమని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం డీప్‌ఫేక్స్, సైబర్ మోసాలు సమాజానికి అతిపెద్ద సవాలుగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, టెక్ సంస్థలు, ఆర్థిక రంగాలు కలిసి డీప్‌ఫేక్స్‌ను అడ్డుకునేందుకు ఒక గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల వద్దకు మోసపూరిత సమాచారం చేరకముందే సాంకేతిక సాయంతో అడ్డుకునేందుకు అంతర్జాతీయ టెలికాం ఆపరేటర్లు, జీఎస్ఎంఏ సమష్టిగా పనిచేయాలని సూచించారు.భుత్వ అధినేతగా 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సమయంలో ఐఎంసీ 10వ వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో ప్రత్యేకమని మోదీ చెప్పారు. ఈ ఏడాది జీఎస్ఎంఏ బోర్డు సమావేశానికి భారత్ వేదికగా నిలవడంపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా వచ్చిన టెలికాం నిపుణులకు స్వాగతం పలికారు.

# రాజ్యాంగ సంస్థలు ఎవరి సొత్తు కాదు

### విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలు
### అనవసర గందరగోళం సృష్టించరాదు.. మాజీ న్యాయమూర్తుల ఘాటు వ్యాఖ్యలు!

**న్యూఢిల్లీ :** దేశంలోని రాజ్యాంగ సంస్థలపై, ముఖ్యంగా ఎన్నికల సంఘం, ఉన్నత న్యాయవ్యవస్థపై జరుగుతున్న విమర్శలపై 42 మంది మాజీ న్యాయమూర్తులు, పదవీ విరమణ చేసిన అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశ పౌరులను ఉద్దేశించి వారు ఓ బహిరంగ లేఖ విడుదల చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజకీయ వేదికలపై ఎన్నికల సంఘం అధికారులు, న్యాయస్థానాలపై అవమానకరమైన భాషను ఉపయోగించడం ఆందోళనకరమని లేఖలో పేర్కొన్నారు. కొందరు రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఓట్ల దొంగతనం జరిగిందంటూ ఆరోపణలు చేస్తున్నప్పటికీ, అదే ఆరోపణలకు సంబంధించి కోర్టుల్లో అఫిడవిట్లు, ఆధారాలు సమర్పించే విషయంలో వెనక్కి తగ్గుతున్నాయని వారు విమర్శించారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు అదే ఈవీఎంలపై ఆధారపడే పార్టీలు ఓటమి ఎదురైనప్పుడు మాత్రం వాటి విశ్వసనీయతను ప్రశ్నించడం సరికాదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణపై జరుగుతున్న వివాదాన్ని కూడా మాజీ న్యాయమూర్తులు, అధికారులు ప్రస్తావించారు. 1950 చట్టం ప్రకారం ఓటర్ల జాబితాల సవరణకు చట్టపరమైన ఆధారం ఉందని తెలిపారు. మరణించిన వారు, ఒక ప్రాంతం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయిన వారు లేదా అర్హత లేని పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత పొందిన పౌరుల పేర్లను చేర్చడం వంటి చర్యలు ఎన్నికల జాబితాలను మరింత ఖచ్చితంగా ఉంచేందుకు ఉద్దేశించినవేనని వివరించారు. నిష్పక్షపాత, విశ్వసనీయ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాలను నిరంతరం సరిచేయడం అవసరమని వారు పేర్కొన్నారు. అయితే ఈ పరిపాలనా ప్రక్రియను కుట్రగా చిత్రీకరించడం ద్వారా ప్రజల్లో అనవసరమైన అనుమానాలు, గందరగోళం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలు విశ్వాసం కోల్పోతే దాని ప్రభావం ప్రజాస్వామ్యంపై తీవ్రంగా ఉంటుందని లేఖలో హెచ్చరించారు. ప్రజల్లో పెరిగే అవిశ్వాసం సామాజిక ఉద్రిక్తతలకు దారితీయవచ్చని, దానిని దేశ వ్యతిరేక శక్తులు తమ ప్రయోజనాలకు ఉపయోగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థలు ఏ ఒక్క ప్రభుత్వం, రాజకీయ పార్టీకి చెందినవి కావని.. అవి దేశ ప్రజలందరికీ చెందినవని గుర్తుచేశారు. వాటి విశ్వసనీయతను దెబ్బతీయడం అంటే పౌరుల ప్రజాస్వామ్య హక్కులపై ప్రభావం చూపడమేనని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో తీవ్రంగా పోటీ చేయవచ్చని, అయితే రాజ్యాంగ సంస్థల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించకూడదని సూచించారు. ఏదైనా ఫిర్యాదు ఉంటే ఆధారాలతో ఎన్నికల సంఘం లేదా న్యాయస్థానాలను ఆశ్రయించాలని కోరారు. మీడియా సంస్థలు కూడా దర్యాప్తు, ఆధారాలు లేకుండా వచ్చే ఆరోపణలు, పుకార్లను వార్తలుగా ప్రచారం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ సంస్థలు పూర్తి పారదర్శకతతో, రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేయాలని సూచించారు. అదే సమయంలో పౌరులు కూడా రాజకీయ వాదనలను గుడ్డిగా నమ్మకుండా వాస్తవాలను పరిశీలించాలని, విశ్వసనీయ ఆధారాల ఆధారంగానే నిర్ణయాలకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఓటు శక్తిపై, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని 42 మంది మాజీ న్యాయమూర్తులు, అధికారులు తమ బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

# ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి

### క్రమటోర్స్క్ బస్టాప్‌పై బాంబుల వర్షం
### బస్టాప్‌లో 33 మంది పౌరుల మృతి

**న్యూఢిల్లీ :** ఉక్రెయిన్‌పై రష్యా మరోమారు క్షిపణి దాడులతో విరుచుకుపడింది. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోర్స్క్ పట్టణంలో రద్దీగా ఉన్న ఒక బస్టాప్‌పై జరిగిన రాకెట్ దాడిలో 33 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడగా, ఈ ఘోర దుర్ఘటనతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. ఈ దాడి ధాటికి బస్టాప్ పరిసరాలన్నీ రక్తసిక్తమయ్యాయి. మృతదేహాలు, శిథిలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించాయి. ఈ ఏడాదిలో రష్యా జరిపిన దాడుల్లో పౌరులు ఇంత పెద్ద సంఖ్యలో మరణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ తీవ్రంగా స్పందించారు. రష్యా ఉద్దేశపూర్వకంగానే పౌరులను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాతుకానికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. "ఇది ముమ్మాటికీ ఉగ్రవాద చర్య. దీనికి తగిన ప్రతీకారం తీర్చుకుంటాం" అని ఆయన హెచ్చరించారు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఘటనతో యుద్ధ ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి.

# సంజూకి మరో ఛాన్స్ ఇస్తారా?

**ఐదు టీ20ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో భారత్**

**సంజూ శాంసన్ వరుస వైఫల్యాల నేపథ్యంలో అతి సెలక్షన్‌పై ఆసక్తి**

**అతడి స్థానంలో సూర్యవంశీని తీసుకుంటారా అనే సందేహాలు**

**భారీగా పరుగులిచ్చిన మయాంక్ యాదవ్ పరిస్థితిపైనా చర్చ**

**రెండో టీ20 అయినా గెలవాలనే కోణంలో వెస్టిండీస్ వ్యూహాలు**

తొలి టీ20లో వెస్టిండీస్ పై అదరగొట్టిన భారత్.. అదే జోరులో సిరీస్ లో 2-0తో ముందంజ వేయాలని చూస్తోంది. మరోవైపు తొలి మ్యాచ్‌లో భారీ ఓటమి ఎదురైన వెస్టిండీస్ ఎలాగైనా పుంజుకుని సిరీస్‌ను సమం చేయాలని పట్టుదలగా ఉంది. అయితే రాంచీలో శుక్రవారం జరిగే రెండో టీ20కి ముందు ఫలితం కంటే ఎక్కువగా ఆసక్తి రేపుతున్నది భారత జట్టు ఎంపికే. సంజూ శాంసన్ కొనసాగుతాడా? వైభవ్ సూర్యవంశీకి అవకాశం వస్తుందా? తొలి మ్యాచ్‌లో భారీగా పరుగులు ఇచ్చిన మయాంక్ యాదవ్‌కు మరో ఛాన్స్ ఇస్తారా? ఈ ప్రశ్నలకు రేపు సమాధానం దొరకనుంది. లక్నోలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వెస్టిండీస్ 171 పరుగులు చేయగా.. భారత్ కేవలం 14.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 43 బంతుల్లోనే అజేయంగా 102 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి 137 పరుగుల అజేయ భాగస్వామ్యంతో భారత్‌కు సునాయాస విజయాన్ని అందించాడు.



### సంజూ స్థానంపై ఉత్కంఠ

తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్ 11 పరుగులకే వెనుదిరిగాడు. అంతకుముందు అతడి చివరి నాలుగు టీ20 ఇన్నింగ్స్‌లు 9, 7, 2, 11 పరుగులుగా ఉన్నాయి. దీంతో ఓపెనింగ్ స్థానంపై చర్చ మొదలైంది. జట్టులో వైభవ్ సూర్యవంశీ రూపంలో దూకుడైన మరో ఓపెనర్ ఉన్నాడు. పవర్‌ప్లేలోనే బౌలర్లపై విరుచుకుపడే సామర్థ్యం వైభవ్‌కు ఉంది. అందుకే అతడిని తుది జట్టులోకి తీసుకుంటే భారత్ ఓపెనింగ్ కూర్పులో మార్పు చేసే అవకాశం ఉంటుంది. అయితే ఒక్క మ్యాచ్‌లో విఫలమైనందుకు సంజూను పక్కన పెడతారా? లేక అనుభవం ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్ కు మరో అవకాశం ఇస్తారా? అన్నదే అసలు ఉత్కంఠ.

### మయాంక్‌కు మరో అవకాశం?

బౌలింగ్‌లోనూ భారత్‌కు ఒక ప్రశ్న ఎదురవుతోంది. తొలి టీ20లో మయాంక్ యాదవ్ తన మొదటి ఓవర్లోనే 16 పరుగులు ఇచ్చాడు. మొత్తంగా కూడా అతడి బౌలింగ్‌లో పరుగుల వరద పారింది. అయితే రూథర్‌ఫోర్డ్‌ను ఔట్ చేసి ఒక వికెట్ సాధించాడు. మరోవైపు అరంగేట్ర మ్యాచ్‌లో నమన్ ధీర్ 3 వికెట్లతో అదరగొట్టాడు. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీశారు. దీంతో స్పిన్ విభాగంపై భారత్‌కు పెద్దగా ఆందోళన కనిపించడం లేదు. పేస్ కూర్పులోనే మార్పు చేసే అవకాశం ఉంది. అయితే మయాంక్‌ను వెంటనే తప్పించకుండా మరో అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయం కూడా ఉంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రయోగాలకు అవకాశం ఉన్నప్పటికీ.. సిరీస్ ఆధిక్యాన్ని 2-0కి పెంచుకోవడం కూడా భారత్‌కు ముఖ్యమే.

### శ్రేయస్ ఫామ్.. భారత్‌కు పెద్ద బలం

తొలి మ్యాచ్‌కు ముందు శ్రేయస్ అయ్యర్ ఫామ్‌పై ప్రశ్నలు తలెత్తాయి. కానీ కెప్టెన్ తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు. 43 బంతుల్లో 102 పరుగులతో టీ20ల్లో తొలి శతకాన్ని నమోదు చేశాడు. దీంతో భారత మిడిలార్డర్‌కు భారీ బలం వచ్చింది. తొలి మ్యాచ్‌లో 35 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను అయ్యర్, ఇషాన్ కిషన్ కలిసి గట్టెక్కించారు. ఇప్పుడు వెస్టిండీస్ బౌలర్లు అయ్యర్‌ను ఎలా అడ్డుకుంటారన్నది కూడా మ్యాచ్‌లో కీలక అంశంగా మారనుంది.

### వెస్టిండీస్ ఏం చేస్తుంది?

తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ పవర్‌ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయింది. తర్వాత షాయ్ హోప్ 52, రూథర్‌ఫోర్డ్ 56 పరుగులతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. కానీ చివరికి 171 పరుగులకే ఆలౌటైంది. భారత్ బ్యాటింగ్ బలం ముందు ఈ స్కోరు సరిపోలేదు. రాంచీలో పరిస్థితులను ఉపయోగించుకుని భారత్‌పై ఒత్తిడి పెంచాలని కరీబియన్ జట్టు చూస్తోంది. ముఖ్యంగా భారత ఓపెనర్లను తొందరగా ఔట్ చేయడం, అయ్యర్‌కు పరుగులు చేయకుండా కట్టడి చేయడం వెస్టిండీస్ వ్యూహంలో కీలకం కానుంది.

### రాంచీలో ఛేజింగ్‌కు పైచేయి

రాంచీ జేఎస్‌సీఏ స్టేడియంలో ఇప్పటివరకు ఏడు టీ20 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో నాలుగు మ్యాచ్‌ల్లో రెండోసారి బ్యాటింగ్ చేసిన జట్టే గెలిచింది. మూడు మ్యాచ్‌ల్లో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు విజయం సాధించింది. ఇక్కడ తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 138 పరుగులుగా ఉంది. అయితే భారీ స్కోర్లకు కూడా ఈ మైదానం వేదికైంది. శ్రీలంకపై భారత్ 196/6 చేయడం ఇక్కడ అత్యధిక టీ20 స్కోరు. న్యూజిలాండ్‌పై భారత్ 155 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించడం ఇక్కడ అత్యధిక విజయవంతమైన ఛేజ్.

# ఆ ఘటన నన్ను బాధించింది

## గంగూలీపై రవిశాస్త్రి సంచలన వ్యాఖ్యలు



టీమిండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. తమ మధ్య ఉన్న పాత వివాదంపై రవిశాస్త్రి తొలిసారి మౌనం వీడాడు. 2016లో భారత జట్టు ప్రధాన కోచ్ ఎంపిక ప్రక్రియలో భాగంగా తనను ఇంటర్వ్యూ చేయాల్సిన కమిటీలో ఉన్న గంగూలీ హాజరుకాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. అది తనను అగౌరవపరిచినట్లు అనిపించిందని వెల్లడించాడు. 2014లో టీమిండియా 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా రవిశాస్త్రి బాధ్యతలు చేపట్టాడు. అతడి పదవీకాలం ముగిసిన అనంతరం, 2016లో బీసీసీఐ ఆ పదవిని రద్దు చేసి, ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తులను ఆహ్వానించింది. రవిశాస్త్రిని కూడా దరఖాస్తు చేసుకోవాలని బోర్డు సూచించింది. ఆ సమయంలో సౌరవ్ గంగూలీ, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్‌లతో కూడిన క్రికెట్ సలహా మండలి (సీఏసీ) అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించింది. అయితే, రవిశాస్త్రి ఇంటర్వ్యూ సమయంలో గంగూలీ గైర్హాజరయ్యాడు. చివరికి, సీఏసీ రవిశాస్త్రిని కాదని అనిల్ కుంబ్లేను ప్రధాన కోచ్‌గా ఎంపిక చేసింది. ఈ పరిణామాలపై రవిశాస్త్రి స్పందిస్తూ, "జట్టు కోసం నేను శాయశక్తులా కృషి చేశాను. అటువంటి తరుణంలో నన్ను ఇంటర్వ్యూ చేయడానికి గంగూలీ రాకపోవడం నన్ను తీవ్రంగా బాధించింది" అని పేర్కొన్నాడు. "నేను డైరెక్టర్‌గా ఉన్న సమయంలో బోర్డు సభ్యులు వచ్చి ఆ పదవిని రద్దు చేస్తున్నామని చెప్పారు. హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకోమని సూచించారు. నన్ను కావాలనే బయటకు పంపించేందుకు కారణాల కోసం వెతికారనిపించింది. ఆ నిర్ణయం నన్ను ఎంతగానో కలచివేసింది" అని వ్యాఖ్యానించాడు. అయితే, ఆ తర్వాత దాదాపు ఏడాదిన్నర పాటు తిరిగి కామెంటేటర్‌గా పనిచేసిన రవిశాస్త్రి, అనంతరం మళ్లీ ప్రధాన కోచ్‌గా భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లోకి అడుగుపెట్టాడు. "జీవితంలో ఇలాంటి ఒడుదొడుకులు సహజం. వాటన్నింటినీ ఎదుర్కొని నేను ముందుకు సాగాను. ఆ విరామంలో నా కోచింగ్ నైపుణ్యాలు మరింత మెరుగుపర్చుకున్నాను. చివరకు నాకు దక్కాల్సిన అవకాశం మళ్లీ దక్కింది" అని రవిశాస్త్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు.

# వైభవ్ విషయంలో తొందరొద్దు.. వినోద్ కాంబ్లీని గుర్తుచేసిన కపిల్ దేవ్!



టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై వస్తున్న ప్రశంసల నేపథ్యంలో భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అద్భుత ప్రతిభ ఉన్నప్పటికీ, అతని కెరీర్‌పై ఇప్పుడే భారీ అంచనాలు పెట్టుకోవడం తొందరపాటు అవుతుందని హెచ్చరించాడు. ప్రతిభ ఒక్కటే సుదీర్ఘ కెరీర్‌కు గీటురాయి కాదని చెబుతూ, మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఉదంతాన్ని ఉదాహరణగా చూపించాడు. ఈ విషయంపై కపిల్ దేవ్ మాట్లాడుతూ... "ఇప్పుడే అతని గురించి మాట్లాడటం తొందరపాటు అవుతుంది. అతనికి సామర్థ్యం ఉందా? అంటే.. కచ్చితంగా ఉంది. కానీ క్రికెట్‌లో ఎంతో మంది అపారమైన ప్రతిభతో అరంగేట్రం చేసి, ఆ తర్వాత కనుమరుగైపోయారు" అని అన్నాడు. "వినోద్ కాంబ్లీని చూడండి. దాని గురించి మనం ఏం చెప్పగలం?" అని ప్రశ్నించాడు. "వైభవ్‌కు ఇప్పుడు 15 ఏళ్లు. అతనికి మరో మూడేళ్ల సమయం ఇవ్వండి, ఆ తర్వాత మనం మాట్లాడదాం. అప్పటికి అతని జీవనశైలి, ఆలోచనా విధానం ఎలా మారతాయో చూడాలి. ప్రస్తుత ప్రదర్శన కంటే రాబోయే రెండేళ్లలో అతను తనను తాను ఎలా మలచుకుంటాడనేది చాలా ముఖ్యం" అని కపిల్ వివరించాడు. ఐపీఎల్ 2026లో 776 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ గెలవడం, అండర్-19 ప్రపంచకప్ ఫైనల్‌లో 80 బంతుల్లోనే అజేయంగా 175 పరుగులు చేయడం వంటి అద్భుత ప్రదర్శనలతో వైభవ్ సూర్యవంశీ అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో యువ ఆటగాడిపై మితిమీరిన అంచనాలు వద్దని కపిల్ దేవ్ స్పష్టం చేశారు.

# టీమిండియాలో ఆడడమే నా టార్గెట్

## సన్‌రైజర్స్ యంగ్ స్టార్ ఆసక్తికర వ్యాఖ్యలు!



ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆకట్టుకున్న మధ్యప్రదేశ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శివాంగ్ కుమార్.. తన తదుపరి లక్ష్యాన్ని వెల్లడించాడు. టీమిండియా తరఫున ఆడటమే తన అంతిమ లక్ష్యమని తెలిపాడు. ఐపీఎల్‌లో ఆడటం, భారత టెస్టు జట్టుకు నెట్ బౌలర్‌గా సేవలందించడం మంచి అనుభవమే అయినా.. అసలు లక్ష్యం మాత్రం భారత జట్టుకు ఎంపిక కావడమేనని చెప్పాడు. ఎడమచేతి మణికట్టు స్పిన్నర్ అయిన శివాంగ్.. ఐపీఎల్ 2026లో 13 మ్యాచ్‌లు ఆడి 9 వికెట్లు తీశాడు. ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుతో పాటు శ్రీలంక పర్యటనకు వెళ్లిన భారత టెస్టు జట్టుకు నెట్ బౌలర్‌గా ఉన్నాడు. "ఐపీఎల్‌లో ఆడటం, భారత జట్టుకు నెట్ బౌలర్‌గా ఉండటం సంతోషంగా ఉంది. కానీ ఐపీఎల్ నా అంతిమ లక్ష్యం కాదు. భారత్ తరఫున ఆడటమే నా లక్ష్యం. ఇంకా చాలా క్రికెట్ ఆడాలి. ఇది నా తొలి సీజన్ మాత్రమే. ఇప్పుడే నా ప్రయాణం మొదలైంది" అని శివాంగ్ చెప్పాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రీ-సీజన్ శిబిరంలోనే తనకు తొలి మ్యాచ్ నుంచి ఆడే అవకాశం వస్తుందని సంకేతాలు అందాయని అతడు తెలిపాడు. కోచ్‌లు తన బౌలింగ్‌పై ప్రత్యేకంగా చర్చించేవారని, విభిన్న పరిస్థితుల్లో ఎలా బౌలింగ్ చేయాలో సూచించేవారని చెప్పాడు. "నువ్వే మా వికెట్ టేకర్" అని కూడా చెప్పేవారని వెల్లడించాడు. తొలి మ్యాచ్‌లో అవకాశం రాకపోయినా రెండో మ్యాచ్ నుంచి తుది జట్టులో రెగ్యులర్‌గా చోటు దక్కిందని శివాంగ్ తెలిపాడు. ఆరంభంలో పెద్దగా రాణించకపోయినా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో కీలక వికెట్లు తీసి తన సత్తా చాటాడు. ఈ క్రమంలో సన్‌రైజర్స్ కోచ్‌ల నుంచి లభించిన ప్రోత్సాహం తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని చెప్పాడు. ప్రధాన కోచ్ డేనియల్ వెటోరి స్పిన్నర్ కావడంతో బౌలర్ మానసిక స్థితిని బాగా అర్థం చేసుకునేవారని తెలిపాడు. కొన్ని మ్యాచ్‌ల్లో పరుగులు ఇచ్చినా.. "నువ్వు బాగా బౌలింగ్ చేస్తున్నావు. మంచి బంతులకు కూడా సిక్సర్లు రావచ్చు. దాని గురించి ఎక్కువగా ఆలోచించొద్దు" అంటూ ధైర్యం చెప్పేవారని గుర్తుచేసుకున్నాడు. బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్ కూడా తనను ఎప్పుడూ నిరుత్సాహపరచలేదని శివాంగ్ చెప్పాడు. "నువ్వు నీ సామర్థ్యంలో 50 శాతం మాత్రమే చూపిస్తున్నావు. ఇంకా మెరుగ్గా చేయగలవు" అని వరుణ్ చెప్పేవారని తెలిపాడు. దేశం తరఫున టెస్టులు ఆడిన ఆటగాడు అలా ప్రోత్సహించడం తనకు ఎంతో ఉత్సాహం ఇచ్చిందన్నాడు. శివాంగ్ ప్రత్యేకత ఎడమచేతి మణికట్టు స్పిన్ మాత్రమే కాదు. అతడు బ్యాటింగ్ కూడా చేయగలడు. తన క్రికెట్ ప్రయాణాన్ని బ్యాటర్‌గానే మొదలుపెట్టానని చెప్పాడు. సన్‌రైజర్స్ బ్యాటింగ్ లైనప్ బలంగా ఉండటంతో ఐపీఎల్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం పెద్దగా రాలేదన్నాడు. అయితే తన బ్యాటింగ్ సామర్థ్యాలు జట్టుకు తెలుసని చెప్పాడు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్‌లో 180.22 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ.. తనలోని మరో కోణాన్ని కూడా చూపిస్తున్నాడు. "నేను బ్యాటింగ్ కూడా చేయగలనని ప్రపంచానికి చూపించాలనుకుంటున్నా" అని శివాంగ్ తెలిపాడు.



# గుండెపోటుతో ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూత

భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన దిగ్గజ నటుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి నానా పటేకర్ (75) గురువారం ఉదయం హఠాన్మరణం చెందారు. గోవాలోని నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) రావడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ వార్తతో ఒక్కసారిగా భారతీయ సినీ సీమ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. గోవాలోని దోనా పౌలా ప్రాంతంలో ఉన్న నివాసంలో నానా పటేకర్ అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ని తక్షణమే మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సుమారు 45 నిమిషాల పాటు సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. ఉదయం 5:20 గంటల ప్రాంతంలో నానా పటేకర్ తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు అధికారికంగా ధృవీకరించారు. ఈ విషాద వార్తను నానా పటేకర్ కుమారుడు మల్హార్ పటేకర్ స్థానిక మీడియాకు స్పష్టం చేశారు. గుండెపోటు కారణంగానే తమ తండ్రి కన్నుమూశారని వెల్లడించారు. దశాబ్దాలుగా విలక్షణ నటనతో మిలియన్ల మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్న ఒక మహానటుడు ఇలా అకస్మాత్తుగా దూరమవ్వడం కుటుంబ సభ్యులను, సన్నిహితులను తీవ్ర శోకసంద్రంలో ముంచెత్తింది. నానా పటేకర్ మృతి పట్ల సినీ, రాజకీయ, సామాజిక వర్గాల నుంచి సంతాపాలు వెల్లువెత్తుతున్నాయి. సహ నటుడు రితీష్ దేశ్‌ముఖ్ సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నానా పటేకర్ వంటి నటుడు మరొకరు లేరని, ఆయన నటనలో ఎవరికీ సాధ్యంకాని ఒక ప్రత్యేక ముద్ర ఉందన్నారు. హీరోగా, విలన్‌గా, కామెడీ నటుడిగా ఆయన చేయలేని పాత్రే లేదని, తెరపైనే కాక రియల్ లైఫ్‌లోనూ సమాజ సేవ చేస్తూ ఆయన రియల్ హీరోగా నిలిచారని గుర్తుచేసుకున్నారు. నానా పటేకర్ సుదీర్ఘ సినీ ప్రస్థానంలో జాతీయ ఉత్తమ నటుడి అవార్డుతో పాటు పలు ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. -పరిందా-, -క్రాంతివీర్-, -ప్రహార్-, -అబ్ తక్ ఛప్పన్- వంటి చిత్రాలలో అద్భుతమైన నటనతో శభాష్ అనిపించుకున్నారు. నటనకే పరిమితం కాకుండా స్వచ్ఛంద సంస్థల ద్వారా మహారాష్ట్రలోని కరువు ప్రాంతాల రైతులకు, గ్రామీణ ప్రజలకు ఆయన చేసిన సామాజిక సేవ ఎనలేనిది. సినీ ప్రపంచంలో తనదైన నటనతో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పిన నానా పటేకర్ మరోవైపు తన నిరాడంబరత, మానవత్వంతో కోట్లాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన హఠాన్మరణం భారతీయ సినిమాకు తీరని లోటని పలువురు ప్రముఖులు కొనియాడారు. అయితే నానా పటేకర్ మృతిపై పోలీసులు మెడికో లీగల్ కేసు నమోదు చేసారు. ఈ నేపథ్యంలో పోస్టు మార్టం నివేదిక వచ్చిన అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు.

# ఒక ఆడదానిలా ఉండకూడదు..

## సమాజపు కట్టుబాట్లపై దివి వద్యత!

టాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన బోల్డ్ అండ్ ఇండిపెండెంట్ విమెన్ గా గుర్తింపు తెచ్చుకున్న నటి దివి వద్యత తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన మనసులోని మాటలను షేర్ చేసారు. ప్రముఖ నటుడు రాజా రవీంద్రతో జరిగిన ఈ ఆసక్తికర సంభాషణలో తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రయాణం.. సమాజంలో మహిళలపై ఉండే మూస పద్ధతుల గురించి నిర్మొహమాటంగా మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూలో దివి చెప్పిన విషయాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా -ఒక ఆడదానిలా ఉండకూడదు- అంటూ దివి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు వైరల్ గా చర్చకు వచ్చింది. దివి స్పందిస్తూ సమాజం అమ్మాయిల మీద కొన్ని నిబంధనలు, కట్టుబాట్లు రుద్దాలని చూస్తుంటుందని తెలిపారు. అమ్మాయిలు ఇలాగే ప్రవర్తించాలనే మూస పద్ధతులను తాను ఎప్పుడూ నమ్మలేదన్నారు. చిన్నప్పటి నుంచి ఎవరికీ భయపడకుండా.. ధైర్యంగా తనకంటూ ఒక స్టాండ్‌తో స్వతంత్రంగా పెరిగానని చెప్పారు. ఇతరుల అంచనాలకు లేదా హద్దులకు తగ్గట్టుగా బతకడం కంటే.. తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకోవడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇక తన మోడలింగ్ నుంచి సినీ పరిశ్రమ వరకు సాగిన ప్రయాణం గురించి చెబుతూ.. ఇండస్ట్రీలో కెరీర్ పరంగా ఎదురైన సవాళ్లను ఎలా ఎదుర్కొన్నదో వివరించారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడానికి తాను ఎంతగానో కష్టపడ్డానని చెప్పారు. ముఖ్యంగా -బిగ్ బాస్- రియాలిటీ షో తన కెరీర్‌కు ఒక పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలిచిందని ఆ షో ద్వారానే తెలుగు ప్రేక్షకుల దగ్గరకు మరింత చేరువయ్యానని దివి సంతోషంగా గుర్తుచేసుకున్నారు. రాజా రవీంద్ర అడిగిన పలు సరదా .. బోల్డ్ ప్రశ్నలకు దివి ఎక్కడా తడబడకుండా స్పష్టమైన అభిప్రాయాలతో సమాధానాలు ఇచ్చారు. జీవితాన్ని చూసే విధానం, నటనపై తనకున్న అభిరుచిని ఈ ఇంటర్వ్యూ ద్వారా అభిమానులతో షేర్ చేసుకున్నారు. ఇండస్ట్రీలో కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు పూర్తి ఆస్కారం ఉన్న వైవిధ్యమైన పాత్రలు చేయాలనే తన బలమైన ఆసక్తిని ఈ సందర్భంగా వెల్లడించారు.



# మళ్లీ వస్తున్న సేనాపతి.. 'ఇండియన్ 3' వార్ మోడ్ ఆన్!



లోకనాయకుడు కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఇండియన్ 3' నుంచి మేకర్స్ ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. నేడు ఈ సినిమాకు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసి అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని చిత్ర వర్గాలు వెల్లడించాయి. నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియా ద్వారా ఈ పోస్టర్‌ను పంచుకుంది. "సేనాపతి జీరో టాలరెన్స్‌తో తిరిగి వస్తున్నారు. 'ఇండియన్ 3' వార్ మోడ్‌లో పునరుజ్జీవనం" అనే క్యాప్షన్‌ను జోడించింది. దీంతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. వాస్తవానికి 'ఇండియన్ 2' చిత్రీకరణ సమయంలోనే మూడో భాగానికి సంబంధించిన కీలక సన్నివేశాలను కూడా చిత్రీకరించారు. సినిమా నిడివి చాలా ఎక్కువగా ఉండటంతో కథను రెండు భాగాలుగా విడుదల చేయాలని దర్శకుడు శంకర్, కమల్ హాసన్ నిర్ణయించుకున్నారు. 'ఇండియన్ 2' కంటే మూడో భాగంపైనే తనకు ఎక్కువ ఆసక్తి ఉందని కమల్ హాసన్ గతంలోనే స్పష్టం చేశారు. 1996లో వచ్చిన 'ఇండియన్' సంచలన విజయం సాధించడంతో దానికి సీక్వెల్‌గా 'ఇండియన్ 2'ను 2017లో ప్రకటించారు. అయితే, ఈ సినిమా ప్రయాణం అనేక అడ్డంకులను ఎదుర్కొంది. సెట్స్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో ముగ్గురు మరణించడం, ఆ తర్వాత కరోనా మహమ్మారి, దర్శక-నిర్మాతల మధ్య విభేదాల కారణంగా షూటింగ్ చాలాకాలం నిలిచిపోయింది. ఆ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు శంకర్, కమల్ తో పాటు లైకా ప్రొడక్షన్స్ ఆర్థిక సహాయం ప్రకటించింది. అనంతరం రెడ్ జెయింట్ మూవీస్ రంగంలోకి దిగడంతో వివాదాలు పరిష్కారమై, చిత్రీకరణ తిరిగి ప్రారంభమైంది. ఎట్టకేలకు 'ఇండియన్ 2' పూర్తి చేశారు. ఆ సినిమా విడుదలైన రెండేళ్ల తర్వాత ఇప్పుడు 'ఇండియన్ 3'కి సంబంధించిన తాజా పోస్టర్ రావడంతో ఫ్రాంచైజీ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అవినీతిపై సేనాపతి చేసే యుద్ధాన్ని మరోసారి తెరపై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ఎం.ఎస్. ధోని నుంచి పాన్-ఇండియా వరకు!

గ్లామర్ డాల్‌గా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న దిశా పటానీ భారతీయ చిత్రసీమలో పదేళ్ల జర్నీని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కథానాయకుడిగా రిలీజ్ అయిన -ఎం.ఎస్. ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ- చిత్రంతో బాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టించిన అందాల భామ దశాబ్ద కాలంగా హిందీ చిత్రాలకే పరిమితం కాలేదు. సౌత్ ఇండియాలోని భారీ పాన్-ఇండియా ప్రాజెక్టులలో మెరుస్తూ తనకంటూ బలమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారు.

చిత్ర పరిశ్రమలో తొలి అడుగుల నుంచే దిశా పటానీ తనలోని విభిన్న కోణాలను ప్రదర్శించే ప్రయత్నం చేశారు. నిజానికి ఆమె నటిగా తొలిసారి కెమెరా ముందుకు వచ్చింది టాలీవుడ్ చిత్రం -లోఫర్- తో. దర్శకుడు పూరి జగన్నాథ్, వరుణ్ తేజ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ద్వారా సౌత్ ప్రేక్షకులకు పరిచయమైన అమ్మడు ఆ తర్వాత బాలీవుడ్‌లో -ఎం.ఎస్. ధోని- బయోపిక్‌తో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయారు. ఆ చిత్రంలో ప్రియాంకగా ఆమె నటన, అమాయకత్వంతో కూడిన నవ్వు ఉత్తరాది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అటుపై బాలీవుడ్‌లో -బాఘీ 2-, -భారత్-, -మలంగ్-, -ఏక్ విలన్ రిటర్న్స్-, -యోధ- వంటి వరుస చిత్రాలలో నటిస్తూ గ్లామర్‌తో పాటు యాక్షన్ పాత్రలలోనూ తానెంత దిట్టో నిరూపించుకున్నారు. కేవలం కమర్షియల్ హంగులకే పరిమితం కాకుండా కఠినమైన స్టంట్ సీక్వెన్స్‌లలో సైతం నటించి యాక్షన్ క్వీన్ గా తన మార్కును చాటుకున్నారు. ఒకే తరహా పాత్రలకే పరిమితం కాకుండా కథలో వైవిధ్యం ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ తన నటనను నిరంతరం పరిపూర్ణం చేసుకునే దిశగా అడుగులు వేశారు.



# ఫేక్ న్యూస్, ఏఐ కంటెంట్..

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కంగనా రనౌత్

ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తన వ్యక్తిత్వ, ప్రచార హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫోటో, గొంతును వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారని, ముఖ్యంగా తప్పుడు వార్తలు, కృత్రిమ మేధ సాయంతో సృష్టించిన కంటెంట్ ద్వారా తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రతివాదులకు సమన్లు జారీ చేసింది. జస్టిస్ వికాస్ మహాజన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. కంగనా రనౌత్ తరఫున న్యాయవాది సాకేత్ సిక్రీ వాదనలు వినిపిస్తూ, ఆమె ప్రతిష్ఠను మసకబార్చే విధంగా ఉన్న పలు వెబ్ లింకులను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో కొన్ని యానిమేటెడ్ వీడియోలు, మీమ్స్ రూపంలో ఉన్నాయని, అవి వ్యంగ్య ధోరణిలో ఉన్నట్లు కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుత దశలో వాటిని తొలగించాలని తాము ఒత్తిడి చేయడం లేదని కంగనా తరఫు న్యాయవాది స్పష్టం చేశారు. దావాకు సంబంధించిన నోటీసులు ముందే అందడంతో, కొందరు ప్రతివాదులు ఇప్పటికే అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించారని ఆయన న్యాయస్థానానికి వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కంగనా పిటిషన్‌పై ప్రతివాదులకు సమన్లు జారీ చేయడంతో పాటు మధ్యంతర ఉత్తర్వుల దరఖాస్తుపై నోటీసులు ఇచ్చింది. పిటిషన్ నుంచి కొందరు ప్రతివాదుల పేర్లను తొలగించిన నేపథ్యంలో, సవరించిన జాబితాను దాఖలు చేయాలని కంగనా న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను 2027 ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల కాలంలో ప్రముఖులు తమ వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడం పెరిగింది. గతంలో అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, రజనీకాంత్, జాకీ ష్రాఫ్ వంటి అగ్ర నటుల విషయంలో ఢిల్లీ హైకోర్టు సానుకూల ఉత్తర్వులు ఇచ్చింది. వారి పేరు, గొంతు, సంభాషణలను అనుమతి లేకుండా వాడరాదని స్పష్టం చేసింది. ఈ క్రమంలో, తప్పుడు వార్తలు, ఏఐ-జనరేటెడ్ కంటెంట్ వంటి ఆధునిక సవాళ్లతో కంగనా దాఖలు చేసిన ఈ పిటిషన్ ప్రాధాన్యత సంతరించుకుంది.

# కరెంట్ కోతలతో ఎండిపోతున్న వరి పైర్లు

**బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జునరెడ్డి**



హుస్నాబాద్,జనత న్యూస్:కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అప్రకటిత విద్యుత్ కోతల వల్లే మండలంలోని పందిల్ల గ్రామంలో వరి పంటలు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జునరెడ్డి ఆరోపించారు. గ్రామంలో ఎండిపోతున్న వరి పొలాలను గురువారం ఆయన నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, రోజుకు 7 - 8 గంటలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని విమర్శించారు. సబ్‌స్టేషన్ల వద్ద రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. వెంటనే వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలుమల్ల నర్సింహారెడ్డి, గాల్‌రెడ్డి, బత్తుల కొమురయ్య, గవ్వ హనుమంతరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీ గౌస్ అలాంకు సలాంకొట్టిన బీఆర్ఎస్ నాయకులు



తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ పోలీసుల అవినీతి వ్యవహారంలో చర్యలకు పూనుకున్న కరీంనగర్ సీపీ గౌస్ అలాంకు బీఆర్ఎస్ నాయకులు సలాం కొట్టారు. జేసీబీ, ట్రాక్టర్ల విడుదల విషయంలో జాప్యం చేసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న తిమ్మాపూర్ సీఐ బొల్లం రమేష్, ఎల్ఎండీ ఎస్సై అన్వర్, కానిస్టేబుల్ అజీజ్ లపై యుద్ధప్రాతిపదికన విచారణ జరిపి సస్పెండ్ చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీపీ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, నాయిని వెంకట రెడ్డి, గడ్డి రమేష్, మాశెట్టి శివ పాలాభిషేకం చేసిన అనంతరం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బాధితుడికి న్యాయం చేసిన జిల్లా పోలీస్ అధికారికి ధన్యావాదాలు తెలిపారు. అత్యుత్సాహం ప్రదర్శించినా, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని నిజాయితీగా రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా వ్యవహరించిన సీపీ కి అభినందనలు తెలిపారు. సామాన్యులకు ధైర్యం కల్గించారని అన్నారు. అధికార పార్టీ వేధింపులకు భయపడకుండా సామాన్యులకు, సంపన్నులకు సమానంగా ఉంటామని సీపీ నిరూపించారని తెలిపారు. రాబోవు కాలంలో ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఒత్తిళ్లకు తలొగ్గకుండా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. అధికారులు సైతం మెప్పు కోసం వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు.

# ఆలయాల నిధులపై ప్రభుత్వానివి అసత్య ప్రచారాలు

**బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి**



హుస్నాబాద్,జనత న్యూస్:దేవాలయాల అభివృద్ధికి భక్తులు, దాతలు సమకూర్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేసుకోవడం సరికాదని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయానికి రూ. 3.80 కోట్లు, పొట్లపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయానికి రూ. 1.50 కోట్లు, హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ దేవస్థానానికి రూ. 85 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చేస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేవాదాయ శాఖ పరిధిలోని ఆయా దేవాలయాల బ్యాంకు ఖాతాల్లో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు పూర్తిస్థాయిలో ఆలయాలకే చెందినవని, అందులో ప్రభుత్వ నిధులు ఏమాత్రం లేవని స్పష్టం చేశారు. ఆలయ నిధులను వినియోగించుకోవడానికి కేవలం పరిపాలనా అనుమతులు ఇవ్వడాన్ని.. ప్రభుత్వం కొత్తగా నిధులు మంజూరు చేసినట్లుగా చిత్రీకరించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. భక్తులు, దాతల కానుకల నిధులనే ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేసుకోవడం సరైంది కాదని హితవు పలికారు. ఆలయ నిధుల వినియోగంపై ప్రభుత్వం వెంటనే స్పష్టతనిచ్చి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

# అప్రకటిత కోతలతో ఎండిపోతున్న వరి పైర్లు

## రహదారి దిగ్బంధం చేసిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు

## చిగురుమామిడిలో ఉద్రిక్తత.. ఆందోళనకారుల అరెస్టు



చిగురుమామిడి,జనత న్యూస్:అప్రకటిత విద్యుత్ కోతలతో మండలంలో వరి పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రహదారి దిగ్బంధం (రాస్తారోకో) చేపట్టారు. కరెంటు సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని, మోటార్లు సైతం కాలిపోతున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ బేతి రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీతారాంపూర్, లంబాడిపల్లి, సుందరగిరి, నవాబుపేట, కొండాపూర్, గాగిరెడ్డిపల్లి, ఉల్లంపల్లి తదితర గ్రామాల్లో పంటలు ఎండిపోయే దుస్థితి వచ్చిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందేదని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తీవ్ర వ్యత్యయాలు ఎదురవుతున్నాయని విమర్శించారు. పొన్నం ప్రభాకర్ మంత్రి అయిన తర్వాతే ఈ పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా నిరంతర విద్యుత్ సరఫరా చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**అధికారులు, పోలీసులతో వాగ్వివాదం**

ఆందోళనకారుల దగ్గరికి చేరుకున్న ట్రాన్స్‌కో ఏఈ.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వగా, స్పష్టమైన ప్రకటన చేసేవరకు విరమించేది లేదని నాయకులు తేల్చిచెప్పారు. అనంతరం ఎస్సై జగదీశ్వర్ నేతృత్వంలో పోలీసులు ఆందోళనకారులను రోడ్డుపై నుంచి బలవంతంగా పక్కకు తప్పించి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓంటల కిషన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెసర రాజేశం,మాజీ ఎంపీటీసి కత్తుల రమేష్, సన్నిల వెంకటేశం, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్వర్ పాష, నాయకులు రామోజీ కృష్ణమాచారి, ఉప సర్పంచ్ గీట్ల తిరుపతిరెడ్డి, ముసుకుల కృష్ణారెడ్డి, బుర్ర తిరుపతి, నాగేల్లి రాజిరెడ్డి, శ్యాంకుర సంపత్ రెడ్డి, మహంకాళి కొమురయ్య, మల్లికార్జున్ రెడ్డి, సాగర్ రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, రమేష్ ,నిలిగొండ దశరథం శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను అరికట్టాలి

**హుస్నాబాద్‌లో దళిత సంఘాల నిరసన**



హుస్నాబాద్,జనత న్యూస్:రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో దళిత మహిళలపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే దళిత విద్యార్థినిని అవమానించిన ఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దళితులపై పెరుగుతున్న అత్యాచారాలు, దాడులపై అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అట్రాసిటీ కేసుల విచారణపై డీజీపీ ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అంతడ్పుల వెంకటస్వామి, దళిత సంఘాల రాష్ట్ర వైస్ ఛైర్మన్ కొమ్ముల సంపత్, సిద్దిపేట జిల్లా జేఏసీ కన్వీనర్ బోనగిరి రవి, నాయకులు గడిపే బాలు, కోహెడ రాజు, అందాసి రాజయ్య, కాదాస్ నగేష్, డప్పు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరగలేదు

**స్పష్టం చేసిన ఎంపీడీఓ రామ్మోహన్‌చారి**



చిగురుమామిడి,జనత న్యూస్:మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఎంపీడీఓ రామ్మోహన్‌చారి స్పష్టం చేశారు. గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ పచ్చిమట్ల మధుసూదన్ ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడ్డారంటూ గారబోయిన బాలమల్లు అనే వ్యక్తి ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ) ఫిర్యాదు చేశారు. సీఎంఓ ఆదేశాల మేరకు అధికారుల బృందంతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ బోయిని రమేష్ సమక్షంలో ఎంపీడీఓ విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుడితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలను విచారించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, ఆధారాలు లభించలేదని వివరించారు. ఎంపీఓ కిరణ్, ఏపీఓ రాజు, టీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్న ఈ విచారణ నివేదికను సీఎంఓకు పంపించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

# క్షయ వ్యాధి రహిత పంచాయతీగా తళారువానిపల్లి

**2025 సంవత్సరానికి టీబీ ముక్త పంచాయతీగా ఎంపిక**



జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 8: గన్నేరువరం మండలంలోని తళారువానిపల్లి గ్రామపంచాయతీని 2025 సంవత్సరానికి క్షయ వ్యాధి రహిత గ్రామపంచాయతీగా ప్రకటించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ జోష్ టీం అధికారులు గ్రామ సర్పంచ్ జి. సురేష్‌ను సన్మానించి, ధ్రువపత్రాన్ని అందజేసి అభినందించారు. గ్రామాన్ని క్షయ వ్యాధి రహిత పంచాయతీగా తీర్చిదిద్దడంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. గ్రామంలో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ క్షయ వ్యాధి నియంత్రణకు తీసుకున్న చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించినట్లు తెలిపారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్‌వాడీ సిబ్బందికి సన్మానం



జనతా న్యూస్, బెజ్జంకి: బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బందిని బీజేపీ మండల అధ్యక్షుడు కొలిపాక రాజు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొలిపాక రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్లకు పైగా ప్రజా సేవలో కొనసాగుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి సత్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దాచారం బూత్ అధ్యక్షులు, 10వ వార్డు సభ్యుడు నేతి మహేష్, బీజేపీ నాయకులు వడ్లకొండ చరణ్, సుద్దాల సాయి, వడ్లకొండ అజయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి మహోత్సవాలకు ముస్తాబైన నగునూరు దుర్గా భవాని ఆలయం

## అక్టోబర్ 10 నుంచి 21 వరకు వైభవంగా ఉత్సవాలు

## 8 కిలోల బంగారు ఆభరణాల తయారీకి భక్తుల భాగస్వామ్యానికి పిలుపు

జనతా న్యూస్, కరీంనగర్: కరీంనగర్ శివారులోని నగునూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పరివార సమేత శ్రీ దుర్గా భవాని దేవాలయం (శంకర మఠం) శరన్నవరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. అక్టోబర్ 10 నుంచి 21 వరకు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఫౌండర్, వంశపారంపర్య చైర్మన్ వంగల లక్ష్మణ్ తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. శృంగేరి పీఠాధిపతులు అందించిన పట్టు వస్త్రాలు, మంత్ర అక్షింతలతో గురువారం సాయంత్రం కరీంనగర్ ప్రకాశం గంజ్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నుంచి నగునూరు దుర్గా భవాని ఆలయం వరకు ఘనంగా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.

### 8 కిలోల బంగారంతో అమ్మవారికి కవచాలు

నగునూరు శ్రీ దుర్గా భవాని అమ్మవారి మూలవిరాట్‌కు 8 కిలోల బంగారంతో సంపూర్ణ బంగారు ఆభరణాలు, కవచాలు తయారు చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించినట్లు వంగల లక్ష్మణ్ తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమంలో భక్తులంతా భాగస్వాములు కావాలని, తమకు తోచిన విధంగా కనీసం ఒక గ్రాము బంగారాన్ని సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 10న సంపూర్ణ అభిషేకం, ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

అక్టోబర్ 11 నుంచి వివిధ రోజుల్లో బ్రాహ్మీ, మాహేశ్వరి, కుమారీ, వైష్ణవీ, లలిత త్రిపుర సుందరి, సరస్వతి, ఇంద్రాణీ, దుర్గా భవాని, అన్నపూర్ణ, విజయదుర్గా తదితర అలంకరణల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు వివరించారు. అక్టోబర్ 20న విజయదశమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు శమీపూజ, 6 గంటలకు రామ్‌లీల నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 21న అర్ధనారీశ్వర అలంకరణ, సింహ, నంది వాహన సేవలతో పాటు ఉదయం 10 గంటలకు దుర్గాభవాని సుందరేశ్వరుల పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి నవరాత్రి మహోత్సవాలను విజయవంతం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఫౌండర్, వంశపారంపర్య చైర్మన్ వంగల లక్ష్మణ్, శృంగేరి పీఠం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీఏ మురళి కోరారు.

# అల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



జనతా న్యూస్, కరీంనగర్: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గోదావరిఖని సింగరేణి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఎం. ఆరాధ్యా రెడ్డి (9వ తరగతి), డి. సంషిత (8వ తరగతి), ఈ. గ్రేసి (8వ తరగతి), పి. అనుమ్ (10వ తరగతి), ముక్రమ్ (10వ తరగతి), బి. కరన్‌దీప్ (10వ తరగతి), టి. నిశ్చల్ (10వ తరగతి), కె. ఋషికేష్ (9వ తరగతి) అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు వీరు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని నరేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ బెజ్జంకి మండల అధ్యక్షుడిగా నల్వాల స్వామి యాదవ్ ఎన్నిక



జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 8: బెజ్జంకి మండల కేంద్రంలో నిర్వహించిన అఖిల భారత యాదవ మహాసభ బెజ్జంకి మండల యాదవ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో వడ్లూరు గ్రామానికి చెందిన నల్వాల స్వామి యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నల్వాల స్వామి యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న గ్రామ శాఖ అధ్యక్షులు, యాదవ బాంధవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఆపద సమయంలో వారికి అందుబాటులో ఉంటానని అన్నారు. యాదవులంతా ఐకమత్యంగా ఉంటే రాజకీయంగా కూడా ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి యాదవుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమానికి ఎన్నికల ఇన్‌చార్జిగా యాదవ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మామిళ్ల ఐలయ్య యాదవ్ వ్యవహరించారు. యూత్ అధ్యక్షుడు గొర్రె రాములు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు దొంతరమైన శ్రీనివాస్ యాదవ్, యువజన జిల్లా అధ్యక్షుడు రాము, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి రమేష్, మాజీ మండల అధ్యక్షుడు మేకల శ్రీకాంత్, జల్ల ప్రభాకర్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 08 :** భారత ఈక్విటీ మార్కెట్లు గురువారం భారీ అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భగ్గుమనడం, వడ్డీ రేట్లు దీర్ఘకాలం పాటు అధిక స్థాయిలోనే కొనసాగుతాయనే ఆందోళనలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల తరలింపు వంటి అంశాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. ఫలితంగా సూచీలు వరుసగా రెండో రోజూ భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 1045.46 పాయింట్లు (1.44%) పతనమై 71,593.24 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 371.25 పాయింట్లు (1.64%) నష్టపోయి 22,231.80 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర ఏకంగా 4% పెరిగి బ్యారెల్‌కు 104 డాలర్ల మార్కును దాటడం మార్కెట్లలో భయాందోళనలకు ప్రధాన కారణమైంది. ఇది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను మరింత పెంచుతుందనే ఆందోళనలు రేకెత్తించింది. ట్రేడింగ్ సమయంలో నిఫ్టీ 22,179.90 వరకు పడిపోయి, 2026 సంవత్సరంలోనే అత్యంత కనిష్ట స్థాయిని నమోదు చేసింది. టెక్నికల్‌గా చూస్తే, నిఫ్టీ కీలకమైన మద్దతు స్థాయిలను కోల్పోయిందని, ఇప్పుడు 22,000 పాయింట్ల మానసిక మద్దతు స్థాయిపై దృష్టి కేంద్రీకృతమైందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ సూచీ కోలుకోవడానికి ప్రయత్నిస్తే 22,400, ఆ తర్వాత 22,600 వద్ద ప్రతిఘటన ఎదుర్కోవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ అమ్మకాల ఒత్తిడి అన్ని రంగాల్లోనూ కనిపించింది. మెటల్ రంగ షేర్లు అత్యధికంగా నష్టపోగా, ఐటీ రంగం మాత్రం కొంతమేర తట్టుకుని నిలబడింది. సెన్సెక్స్-30 షేర్లలో టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్ మాత్రమే లాభపడగా.. ఐటీసీ, ఇండిగో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ, మారుతీ సుజుకీ వంటి దిగ్గజాలు కూడా నష్టాల్లో ముగిశాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ ఇదే ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.53%, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.34% చొప్పున పడిపోయాయి. రానున్న రోజుల్లో మార్కెట్ దృష్టి క్యూ2 (రెండో త్రైమాసికం) ఫలితాలపైకి మళ్లనుంది. డిమాండ్ స్థిరత్వం, ముడిసరుకుల వ్యయాల నిర్వహణపై కంపెనీల యాజమాన్యాలు చేసే వ్యాఖ్యలు సమీప భవిష్యత్తులో మార్కెట్ గమనాన్ని నిర్దేశించనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# క్యాన్సర్ మందుల ధరలపై కేంద్రం కసరత్తు

### 70 శాతం వరకు ధరల తగ్గింపుకు చర్యలు

### 30 శాతానికి పరిమితం కానున్న ట్రేడ్ మార్జిన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 : క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ పరిధిలో లేని అన్ని క్యాన్సర్ మందులపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేసింది. ఈ నిర్ణయంతో కొన్ని మందుల గరిష్ఠ చిల్లర ధరలు (ఎంఆర్‌పీ) 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల రోగులకు ఏటా సుమారు రూ.2,500 కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ నిర్ణయం బ్రాండెడ్, జనరిక్ మందులతో పాటు దేశీయ, దిగుమతి మందులకూ వర్తిస్తుంది. పేటెంట్ ఉన్నవి, లేనివి కూడా ఇందులోకి వస్తాయి. మందుల సరఫరా వ్యవస్థలో అధిక లాభాలను నియంత్రించడంతో పాటు క్యాన్సర్ చికిత్సను మరింత అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్రం ఈ చర్య చేపట్టింది. క్యాన్సర్ మందుల ధరలపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సెప్టెంబర్ 29న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం కీలక ప్రశ్నలు వేసింది. ఓ క్యాన్సర్ మందును రిటైలర్లకు సుమారు రూ.2,700కు సరఫరా చేస్తుండగా.. దాని ఎంఆర్‌పీ రూ.27,000గా ఉన్న విషయాన్ని ప్రస్తావించింది. మందులపై ఒకే విధమైన మార్జిన్‌ను నిర్ణయించలేమా అని కేంద్రాన్ని కోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ పథకాల కింద చికిత్స పొందుతున్న వారికి ఆసుపత్రుల్లోని సొంత ఫార్మసీల నుంచే మందులు కొనాలని చెప్పడంపైనా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అక్టోబర్ 12న మరోసారి విచారణ జరగనుంది. ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేయడం ఇదే తొలిసారి కాదు. 2019లో 42 నాన్-షెడ్యూల్డ్ క్యాన్సర్ మందులపై జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) 30 శాతం మార్జిన్‌ను అమలు చేసింది. దీంతో 526 బ్రాండ్ల ఎంఆర్‌పీలు సగటున 50 శాతం తగ్గాయని కేంద్రం తెలిపింది. అప్పట్లో రోగులకు ఏటా సుమారు రూ.984 కోట్ల మేర ఆదా అయినట్లు అంచనా. తాజా నిర్ణయంతో కొన్ని మందుల ధరలు 70 శాతం వరకు తగ్గొచ్చని కేంద్రం చెబుతోంది. 2026 మార్చి నాటికి 131 క్యాన్సర్ మందులకు ఎన్‌పీపీఏ ధర పరిమితులు అమల్లో ఉన్నాయి. జన ఔషధి వంటి పథకాలు, కస్టమ్స్ సుంకాల తగ్గింపుతోనూ క్యాన్సర్ చికిత్స ఖర్చును తగ్గించే చర్యలు కొనసాగుతున్నాయి.

# దుర్గామాత మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 8: దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గామాత మండపాలు, విగ్రహాలకు సంబంధించిన వివరాలను పోలీసు శాఖ ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని బెజ్జంకి ఎస్ఐ తోట తిరుపతి సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు సంబంధించిన 'టీఎస్ పోలీస్ జీవో వి' వెబ్‌సైట్‌లో మండపం, విగ్రహానికి సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ సూచనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ కోరారు.

# కుల బహిష్కరణ చేశారంటూ ట్యాంక్ ఎక్కిన భార్యాభర్తలు



జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 8: యాదవ సంఘం తమను కులం నుంచి బహిష్కరించిందని ఆరోపిస్తూ బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామానికి చెందిన జల చంద్రయ్య, కవిత దంపతులు గురువారం బెజ్జంకి గుట్టపై ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ యాదవ సంఘం నేత స్వామి తమను కులం నుంచి బహిష్కరించారని ఆరోపించారు. తమను కులం నుంచి బహిష్కరించే అధికారం ఎవరికుందని, తమది ఏ కులమో చెప్పాలని డిమాండ్ చేశారు. స్వామికి మాజీ మంత్రి హరీశ్‌రావు, రసమయి బాలకిషన్ అండగా ఉన్నారని చంద్రయ్య ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ట్యాంక్ ఎక్కి నిరసన చేపట్టినట్లు తెలిపారు.

# ముగ్గురిని బైండ్ ఓవర్ చేసిన తహసీల్దార్




జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 8: బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన ముగ్గురిని శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా మంచి ప్రవర్తనతో ఉండాలని తహసీల్దార్ ఎదుట బైండ్ ఓవర్ చేసినట్లు అధికారులు తెలిపారు.

తహసీల్దార్ తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జంకి గ్రామానికి చెందిన రామ్‌చరణ్ పరశు రాములు, లింగాల దిలీప్‌కుమార్, కమటం కార్తీక్‌లను బైండ్ ఓవర్ చేశారు. ఈ సందర్భంగా వారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా మంచి ప్రవర్తనతో ఉంటామని తహసీల్దార్ ఎదుట లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# యువజన సంఘ అధ్యక్షుడి నుంచి జిల్లా మైనారిటీ చైర్మన్‌గా ఎం.ఏ. నయీమ్




కోరుట్ల, జనతా న్యూస్: కోరుట్ల పట్టణంలో యువజన సంఘం అధ్యక్షుడిగా ప్రజా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఎం.ఏ. నయీమ్ తాజాగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. యువత సమస్యలు, సామాజిక అంశాలు, మైనారిటీల సంక్షేమంపై చురుకుగా పనిచేసిన నయీమ్ పీస్ ఆఫ్ తెలంగాణ ఎన్జీవో అధ్యక్షుడిగా, కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్‌గా, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు. తాజా బాధ్యతల్లో భాగంగా మైనారిటీల విద్య, ఉపాధి, సంక్షేమంతో పాటు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నయీమ్ తెలిపారు. యువతకు అవకాశాలు కల్పించేందుకు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com